# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 22, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## క్రిస్మస్ వేడుకలకు ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్, డిసెంబర్21, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు.

16లో...

## గిరిజనుల అభివృద్ధి కోసం

# ప్రత్యేక చొరవ చూపండి

### రాష్ట్రపతిని కోరిన మంత్రి సీతక్క





ములుగు జిల్లా ప్రభాతవార్త: గత ప్రభుత్వ వైఫల్యాలతో నిధుల లేమితో ఆదివాసీ పల్లెల్లో,గిరిజన తండాల్లో కుంటుపడిన అభివృద్ధిపై మంత్రి సీతక్క దృష్టి సారించారు. మారుమూల పల్లెలలో ఏళ్ల తరబడి సమస్యల వలయంలో మగ్గుతున్న ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం సీతక్క ముందడుగు వేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు పార్టీలకతీతంగా ఎస్టీల అభివృద్ధి పై రాష్ట్రపతితో సమావేశం నిర్వహణకు మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఒక్కతాటిపై కదిలారు.

2 లో...



2 లో...

## మన అగ్రిటెక్‌లో వైభవంగా

# అయ్యప్ప పడిపూజ మహోత్సవం

అయ్యప్ప నామస్మరణతో మారు మోగిన ఎనమాముల పరీవాహక ప్రాంతం

మన అగ్రిటెక్‌కు పెద్ద ఎత్తున తరలి వచ్చిన అయ్యప్ప స్వాములు, భక్తులు

కన్నుల పండుగగా మారిన మన అగ్రిటెక్

అయ్యప్ప స్వామి పాటలతో, భజనలతో విభిన్న వాయిద్యాలతో అయ్యప్పస్వామిని కొలిచిన భక్తులు

ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో యావత్తు రైతాంగం, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించిన అధినేత పాషికంటి రమేష్

హన్మకొండ బ్యూరో. డిసెంబరు 21. ప్రభాతవార్త; ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద గ్రేన్ మార్కెట్ అయిన ఎనమాముల మార్కెట్ నేడు అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది ఎనమాముల మార్కెట్ లోని...

## మామిడి రైతులు ఆధునిక

# పద్ధతులు పాటించాలి

తెల్లపూత ముగిసే దశలో తేలికపాటి తడి ఇవ్వాలి

జిల్లా ఉద్యానపట్టుపరిశ్రమ అధికారి మరియన్న

మహబూబాబాద్,డిసెంబర్21,ప్రభాతవార్త: జిల్లాలో 1301ఎకరాల్లో మామిడి తోటలు సాగు అవుతున్నాయని సీజన్ ప్రారంభమవుతున్నందున మామిడి సాగు రైతులు మెలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న రైతులకు సూచించారు. శనివారం వారు వార్త విలేఖరితో మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రకాల సాగు, కొమ్మ కత్తిరింపు, బిందు సేద్యం, ఫర్టిగేషన్, సేంద్రియ పద్ధతులు కార్బైడ్ రహితంగా పండ్లను మగ్గించుట ఉత్పత్తులకు విలువ జోడింపు మొదలైనవి పాటించడం వలన రైతుకు ఎకరానికి రూ.లక్ష ఆదాయం వస్తుందన్నారు.



2 లో...

# ఓటమి గెలుపునకు పునాది

## చదువుతోపాటు క్రీడలు కొనసాగించాలి

### ఎంపీ కడియం కావ్య




2లో...

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పల్లెలనుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలోగల మినీస్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీఎంకప్-2024 ముగింపు, బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, మునిసిపల్ చైర్పర్సన్ పోకల జమునలతో కలిసి ఎంపీ కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# మన అగ్రిటెక్‌లో వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

మొదటి పేజి తురువాయి..

అపరాల యార్డ్ లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్పబడిన మన అగ్రిటెక్ సంస్థ వ్యవస్థాపకులు పాషికంటి నాగజ్యోతి రమేష్ దంపతుల ఆద్వర్యంలో మన అగ్రిటెక్ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం కన్నులపండుగగా జరిగింది ఈ సందర్భంగా అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ అయ్యప్ప స్వామి వారిని పేటతుళ్ళి చేసుకుంటూ స్వామి వారి స్వగృహానికి తీసుకొచ్చారు అయ్యప్ప సన్నిదిలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు... ఈ సందర్భంగా అయ్యప్ప నామ స్మరణలో సుమారు వెయ్యి మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. గురుస్వాములు శ్రీ రాం శర్మ తో పాటు పలువురు గురు స్వాముల సమక్షంలో మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ వారి సిబ్బంది మునుకుట్ల సందీప్, ఉపేందర్ స్వాములు మరియు మాలదరణ చేసిన అయ్యప్పలు అత్యంత నిష్ఠతో ఆ అయ్యప్ప స్వామికి పంచామృతాలు, పండ్లు, పూలతో అభిషేకం నిర్వహించారు అయ్యప్ప స్వాములు, ప్రజలు, సిబ్బంది, భక్తులు భక్తి పారవశ్యంలో తరించిపోయారు తదనంతరం అయ్యప్ప స్వాముల బీక్ష, ప్రజలకు అన్న సంతర్పణం గావించారు అయ్యప్ప స్వామి అనుగ్రహంతో రైతులు, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్థిల్లాలని, పాడి పంటలు సమృద్ధిగా పొందాలని ఇలాగే



తనకు రైతులకు సేవ చేసే అవకాశం అయ్యప్ప స్వామి కల్పించాలని మన అగ్రిటెక్ అధినేత రమేష్ ఆ అయ్యప్పను వేడుకున్నామన్నారు...తన ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి విచ్చేసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొమ్మినేని రవీందర్ రెడ్డి, ఎనమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల, మరియు ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన గురుస్వాములు, అయ్యప్ప స్వాములకు, అయ్యప్ప భక్తులకు పాషికంటి రమేష్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.. చీఫ్ గెస్ట్ ; ఛాంబర్ చైర్మన్:బొమ్మినేని రవీందర్ గారు, సెక్రటరీ నిర్మల గారు





# గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపండి

మొదటి పేజి తురువాయి..

రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూతో ప్రత్యేకంగా భేటీ అయిన వీరు మంత్రి సీతక్క అధ్యక్షతన గిరిజన ఆదివాసి ప్రజల అభివృద్ధిపై 15 నిమిషాల పాటు చర్చ జరిపారు. రాష్ట్రంలో ఎస్టీల సమస్యలపై, వారి ఆర్థిక పరిస్థితి పై, వారికి సంక్షేమ ఫలాల అభివృద్ధి కోసం చేపట్టిన వివిధ రకాల కార్యక్రమాల వివరాలను రాష్ట్రపతికి తెలియపరిచారు. గత రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ఆదివాసుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, గత ప్రభుత్వ చిన్న చూపుతో అభివృద్ధిలో ఎస్టీలు మరొక పది సంవత్సరాలు వెనక్కి వెళ్లారని ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్రపతిని ఎమ్మెల్యేలు కోరారు. గిరిజనుల పెద్దదిక్కుగా వారి అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు అయ్యేలా చూడాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్రపతి గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం నుంచి ఎన్ని నిధులు వస్తున్నాయి, ఎక్కడెక్కడ ఖర్చు చేస్తున్నారు, ఇంకా ఎన్ని నిధులు కావాల్సి ఉంది అనే అంశాలపై ఎప్పటికప్పుడు ఎస్టి ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించి కేంద్రానికి నివేదిక అందజేయాలని రాష్ట్రపతి ఆమోదం ఆదేశించారు. రాష్ట్రంలో గిరిజనుల అవసరాలను బట్టి కేంద్రం నుంచి అదనంగా నిధులు మంజూరు చేయించేందుకు చొరవ చూపిస్తానని రాష్ట్రపతి మంత్రి సీతక్కకు హామీ ఇచ్చారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, గిరిజనుల సంక్షేమం కోసం తనతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిన మంత్రి సీతక్కను రాష్ట్రపతి అభినందించారు. తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్రపతి కి గిరిజన ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.



# మామిడి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

మొదటి పేజి తురువాయి..

శనివారం వారు వార్త విలేఖరితో మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రకాల సాగు, కొమ్మ కత్తిరింపు, బిందు సేద్యం, ఫర్టిగేషన్, సేంద్రియ పద్ధతులు కార్బైడ్ రహితంగా పండ్లను మగ్గించుట ఉత్పత్తులకు విలువ జోడింపు మొదలైనవి పాటించడం వలన రైతుకు ఎకరానికి రూ.లక్ష ఆదాయం వస్తుందన్నారు. మామిడి జూన్ నుండి అక్టోబర్ నెల వరకు రైతులు పాటించి సమగ్ర సాగు పద్ధతులకు అనుగుణంగా అక్టోబర్, నవంబర్ మాసాల్లో ముదిరిన రెమ్మల్లో పూ మొగ్గలు ఏర్పడడం జరుగుతుందన్నారు. మొగ్గలను ఉత్తేజపరుచడానికి తొందరంగా పూత తెప్పించడానికి డిసెంబర్‌లో నీటి వసతి ఉన్న తోటల్లో పాదుల్లో తేలికపాటి తడి ఇవ్వడం లేదా లీటరు నీటికి పోటాసియం నైట్రేట్ 10గ్రాములు+యూరియా 5గ్రా॥ చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయడం వల్ల దాదాపు ఒకేసారి చిగురించి పూత త్వరగా వచ్చేలా చేయవచ్చన్నారు. ఒక కొమ్మలో 2నుండి3 పుష్పాలు ఉంటాయని ఈ పూతలో 99శాతం రాలిపోతుందన్నారు. ఒక పూరెమ్మకు 5నుండి 6పిందెలు కడతాయని చివరికి 1,2పిందేలు మాత్రమే ఎదిగి కాయలుగా మారుతాయన్నారు. అధిక ఉష్ణోగ్రత, బుడిత తెగులు, తేనే మంచు పురుగు, నీటి ఎద్దడి, అధిక తేమ, హార్మోన్ల వల్ల పూత, పిందె రాలుతాయన్నారు. తెల్ల పూత సమయంలో పురుగుమందులు పిచికారి చేయవద్దన్నారు. దీని వల్ల ఈగలు, తేనేటీగలు ఎక్కువగా తోటలో తిరిగి ఫలదీకరణ పెంచి పిందె కట్టడం పెంచుతాయన్నారు. పూత సమయంలో 1-2తేనెటీగ పెట్టేలను తోటలో పెట్టడం ద్వారా పిందె కట్టే శాతాన్ని మెరుగుపడొచ్చన్నారు. తోటలో అక్కడక్కడ బెల్లం ద్రావణంలో తడిపిన గొనె సంచులను వేలాదిదీయం ద్వారా ఈగలను ఆకర్షించి పిందె కట్టేశాతాన్ని పెంచవచ్చన్నారు. తెల్లపూత ముగిసే దశలో ఒకసారి తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా పిందె కట్టడం పెంచవచ్చన్నారు. పచ్చిపూత దశలో అంటే పూత కాడలు బయటకు వచ్చే పూలు వికసించకుండా ఇంకా మొగ్గదశలో ఉన్నప్పుడు లీటరు నీటికి 0.3మి.లీ ఇమిడాక్లోఫ్రిడ్ కలిపి పిచికారి చేయడం ద్వారా తేనే మంచు పురుగులను నివారించవచ్చన్నారు. పూత చుట్టూ పురుగు పూతను గూడుగా ఏర్పర్చుకొని పూతను తిని విపరీతంగా నష్టపరుస్తుందన్నారు. పూత దశలో బుడిత తెగులు కనిపిస్తే లీటరు నీటికి హెక్సాకోనజోల్ 2మి.లీ లేదా ప్రొపికోనజోల్ 1మి.లీ లేదా డైనోకాప్ 1మి.లీ చొప్పున కలిపి పూత కాడలు తడిచేలా పిచికారి చేయాలన్నారు. పూత మాడు తెగులు నివారణకు మొగ్గ బయటకు వచ్చే దశలో 3గ్రా॥ కాపర్ ఆక్సిక్లోరైడ్ పచ్చిపూత మీద 1గ్రా. కార్బండాజిమ్ 1గ్రా.థయోపినైట్ మిథైల్‌ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. తద్వారా పంట దిగుబడి పెరిగి రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు.








# ఓటమి గెలుపుకు పునాది

మొదటి పేజి తురువాయి..

శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలోగల మినీస్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీఎంకప్-2024 ముగింపు, బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శివరాజ్, మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమునలతో కలిసి ఎంపీ కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఓటమి గెలుపుకు పునాది అని, విద్యార్థులు, యువత సోషల్ మీడియా ఇతర వ్యాసనాలకు బానిసలు కాకుండా క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రయత్నించి ఓడిపోవచ్చేమో కానీ ప్రయత్నించకుండా ఓడిపోకూడదన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని, అప్పుడే మానసికంగా ఉల్లాసంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. ప్రథమంగా బాలికలు క్రీడల్లో రాణించాలంటే నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం కావాలని, ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సాహించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూక్రీడల్లో విజేతగా నిలవడం కంటే ముఖ్యంగా పాల్గొనడం ప్రధానమని, దీనిద్వారా ఎంతో నేర్చుకోవచ్చన్నారు. చదువుతోపాటు క్రీడలను కొనసాగించాలని, దీంతో అన్ని ఉద్యోగ పోటీ పరీక్షల్లో కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పోటీల్లో గెలిచిన జిల్లాస్థాయి క్రీడల విజేతలకు, రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ వసంత, ప్రజాప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ప్రీ క్రిస్టమస్ వేడుక

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం ప్రీ క్రిస్టమస్ వేడుకను కళాశాలబోధన, బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సౌకరి జ్యోతి, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ సుదర్శన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, విశ్రాంతి ఆచార్యులు డాక్టర్ శర్మ, పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ సాంస్కృతిక సాంప్రదాయక పండుగలు కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఇటీవల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించామని, ఇప్పుడు క్రిస్మస్ పండుగను, కాలానుగుణంగా వచ్చే పండుగల వేడుకలను నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ శర్మ, రమేష్, సుదర్శన్ చిర్రరాజు, కర్ణాకర్, డాక్టర్ భిక్షపతి, బోధనేతర సిబ్బంది నాయకులు రాజు, సుశీల్, ఐలయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ కేక్ కట్ చేశారు.



# గీతాంజలి హైస్కూల్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)

పట్టణంలోని స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు సుమారుగు 150 గణిత శాస్త్ర మోడల్స్ మ్యాథమెటిక్స్ ఎక్స్పోలో భాగంగా ప్రదర్శించారు. వివిధ రకాల గణితశాస్త్ర సూత్రాలు, పరిశోధనలు తయారు చేసి అది ఉపయోగించే విధానాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టును, మ్యాథమెటిక్స్ మోడల్స్ ప్రదర్శనలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లలందరికి రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను వివరించి, గణిత శాస్త్రం సులువుగా నేర్చుకోవచ్చునని అలాగే రామానుజం అతి చిన్న వయసులో గణితశాస్త్ర మేధావి అయిన విధానం గురించి పిల్లలకు వివరించారు. పిల్లలందరు మరో రామానుజన్ లాగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్, ఇంచార్జి రాధా, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పవన్, కృష్ణ, బిక్షపతి, లతా, జ్యోతి, సమత, ఆరిఫా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణితవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలోనే మేటి గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ అని వారు గుర్తు చేశారు. అనంతరం అంతర్జాతీయ మెడిటేషన్ దేను పురస్కరించుకొని విద్యార్థులచే మెడిటేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**చెన్నారావుపేటలో....:** విద్యార్థులు గణితంపై ఆశక్తిని మరింత పెంచుకోవాలని సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస రామానుజన్ చిత్రపటములకు పూలమాలవేసి నివాళ్లర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి విషయం గణితశాస్త్రంపై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు గణితంను ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మేడి రమేష్‌గౌడ్, వల్ల వేణు, నవీన్, జ్యోతి, రోజా, రాణి, స్వప్న, పద్మ, గౌతమి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** మండలం లోని అప్పలరావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఒక రోజు ముందుగా పాఠశాలలో గణిత దినోత్సవం జరిపారు. పాటశాల ప్రధానోపా ధ్యాయులు కే. రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో గణిత అవశ్యకతను వివరించారు. గణితం లేని రోజు గణిత అనువర్తనాలు లేని ప్రపంచం మనం ఊహించలేమన్నారు. కొన్ని సందర్భాలలో విఫలమైనప్పటికి పట్టుదలతో ముందుకు సాగితే అనూహ్య విజయాలను సొంతం చేసుకోవచ్చునని రామానుజన్ జీవితం మనకు చూపుతోందన్నారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు పలు ఎగ్జిబిట్లను రూపొందించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, గీత, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి బిఆర్.అంబేద్కర్

**-మాజీ జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న**

నల్లబెల్లి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)



ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని మాజీ వరంగల్ జిల్లా జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచం గుర్తించిన మేధావుల్లో మేటి వాడైన డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని రాజకీయాలకు అతీతంగా ప్రతి వ్యక్తి అంబేద్కర్ సూచించిన దారిలో నడవడంతో పాటు భారత రాజ్యాంగం ఇచ్చిన ఫలాలను పొందాలని ఆమె కోరారు. అంటరాని తనం అస్పృశ్యత పూర్తిగా నిర్మూళించిన రోజే మనం అంబేద్కర్‌కు నిజమైన నివాళ్లను అర్పించిన వాళ్లమవుతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

దుగ్గొండి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)



సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం హన్మకొండ ఏకశిల పార్కులో జిల్లాల ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మధ్యాహ్న భోజన విరామం సమయంలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. 13 రోజుల నుండి సమ్మె చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ మినిమం టైం స్కేల్ మంజూరి చేయాలన్నారు. అందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి వాంకుడోతు వీరన్న నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుశీల, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాడి సుదర్శన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్.కె. అహ్మద్ పాషా, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంధ్యారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం

చెన్నారావుపేట, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)

బాల్యం నుండే విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని జిల్లా కమ్యూనిటీ మొబైల్ ఏషియన్ అధికారి సుభాష్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పరుపాటి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన ప్రతి నెల మూడవ శనివారం జరిగే ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రులకు పౌష్టికాహార దినోత్సవం యొక్క ప్రాధాన్యత విద్యార్థులకు పోషక ఆహార పదార్థాలు అందించినట్లయితే విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి అభినందించారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన నాలుగు రూముల భవనం పూర్తి చేయాలని అధికారులను కోరారు. అలాగైతే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పాపమ్మ, గ్రామ కార్యదర్శి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కలం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 38వ అన్నదాన ప్రసాద వితరణ

నర్సంపేట, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)

పట్టణంలోని స్థానిక శ్రీధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయంలో శనివారం మహాన్నదానం ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దాతలు కళ్యాణి వంశీధర్, వరహా, శీలం నాగలక్ష్మి, రమా, కిషోర్‌రెడ్డి, శ్రేష్ఠ, స్వాతి, సుథేష్‌కుమార్, పాకాల భవాని, చక్రపాణి, రక్షపేట మదనపల్లి అనితాదేవి, ఉపేందర్, శ్రావణ్‌కుమార్, రమ్య, రితన్య, సాద్విక, పెద్ది మాధవి, శ్రీధర్, గుణిశెట్టి శ్రావణి, శ్రీధర్‌లు పాల్గొని నూతన వస్త్రాలు స్వీకరించి దాతల నామగోత్రాలతో పూజలు అభిషేకాలు నిర్వహించగా నైవేద్యం శిరస్సుపై ధరించి పదని, తాంబడి జ్యోతులు వెలిగిస్తూ మాలాదార స్వాములకు భక్తులకి మహాఅన్నదాన ప్రసాద వితరణ చేశారు. నేడు (డిసెంబర్ 22) ఆదివారం ఉదయం 9:30కి ఆలయంలో దివ్యపడిపూజ పుష్పాభిషేక మహోత్సవంలో స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి పరివార సైన్యం పాల్గొనగా స్వామివారికి వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి మాలాధారస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పలువురు భక్తులు, గురుస్వాములు, మాలాదార స్వాములు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించిన యువకుడు చికిత్సపొందుతు మృతి

గార్ల, డిసెంబర్21 (ప్రభాతవార్త):

జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు సేవించిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందిన విషాదసంఘటన శనివారం మండలంలో జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బాణోత్ వంశీ(22) గతంలో ఒక యువతిని ప్రేమించడం జరిగిందని, గత కొద్దిరోజుల క్రితం ఆమే చనిపోవడంతో ప్రేమించిన ప్రియురాలు దూరమై అనంత లోకాల్లో కానరాకుండా పోయిందని మానసిక ఆవేదన గురవుతున్నాడు. ఈక్రమంలో తను లేని జీవితం నాకెందుకు అని జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు సేవించి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద పడిఉండటాన్ని స్థానికులు, గ్రామపెద్దలు గమనించి సమాచారం ఇవ్వగా హుటాహుటీనా ఆసుపత్రికి తరలించినట్లు, చికిత్స పొందుతు మృతి చెందాడని మృతుడి తల్లి బాణోత్ భద్రమ్మ ధరఖాస్తులో పేర్కొంటు పోలీస్ స్టేషన్‌లో అందించిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బచ్చన్నపేట, డిసెంబర21 (ప్రభాతవార్త) :



మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పలు మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన గర్నెపల్లి ఐలయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందగా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేశారు. బచ్చనపేట మండలఅధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, మహిళాకాంగ్రెస్ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ఎద్దుహరీష్‌తోపాటు పలు మండలాల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను తొలగించి.... గుంతలు పూడ్చి

చెన్నారావుపేట, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)

చెన్నారావుపేట పోలీసులు శనివారం పలు సామాజిక స్పృహ కలిగినటువంటి కార్యక్రమాలను చేపట్టారు. జల్లి శివారు ఎల్లయ్యగూడెం రోడ్డులో శుక్రవారం అర్ధరాత్రి చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో సమాచారం అందుకున్న ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడిన చెట్టును జెసిబి సహాయంతో తొలగింప చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేశారు. అలాగే చెన్నారావుపేట నర్సంపేట ప్రధాన రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు దీంతో పోలీసులు గుంతల్లో సిమెంట్ కాంక్రీట్ వేయించి గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. కాగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పలువురు ప్రయాణికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.






## ఆదర్శలో ఆకట్టుకున్న మ్యాథ్స్ ఫేయిర్

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన పలు గణితశాస్త్ర ఎగ్జిబిట్లు, నూతన ఆవిష్కరణలు, ఇతర ప్రాజెక్టులను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణితంలో రాణిస్తూ అన్ని అంశాలపై పట్టు సాధించాలన్నారు. ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోని శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు వినియోగించాలన్నారు. అనంతరం మ్యాథ్స్ ఫెయిర్లో విజేతలుగా నిల్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బీపిరావు, వెంకట్రాజం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసేది ఎప్పుడు

**ఎమ్మార్సీ తాళాలు తీసేది ఎప్పుడు...!**

**మూతపడ్డ మండల విద్యా వనరుల కేంద్రం**

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు తమ యొక్క ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని సమ్మె చేయడం జరుగుతుంది. సమ్మెలో భాగంగా జిఓ కాపీ వచ్చేవరకు విధుల్లో చేరేది లేదని మండల విద్యా వనరుల కేంద్రానికి తాళం వేసి 13 రోజులుగా పూర్తి స్థాయిలో సమ్మెకు దిగారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలని కాటారం మండల విద్యావనల కేంద్రంలోని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్థమని వారు అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని , ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకొని మా బతుకుల్లో మా జీవితాల్లో వెలుగు నింపుతాడని ఆశిస్తున్నామని వారు అన్నారు.

## నెక్కొండ రైల్వే స్టేషన్‌లో పట్టుబడ్డ గుడుంబ తయారీ సామాగ్రి

*నెక్కొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణంలో గల రైల్వే స్టేషన్‌లో పోలీసులు నిర్వహించిన దాడుల్లో నాటు సారా(గుడుంబ) తయారీ సామాగ్రీ పట్టుబడినట్లు నెక్కొండ ఎస్ఐ ఎం.మహేందర్ పేర్కొన్నారు. నెక్కొండ రేల్వే స్టేషన్ వద్ద అక్రమంగా నల్లబెల్లం, పట్టికను కొర్ర శ్రీను, కొర్ర మాలు, ఆంగోతు లాలి, కొర్ర భద్రమ్మల వద్ద 1080 కేజీల నల్లబెల్లం, 200 కేజీల పటికను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృత్రిమ గర్భాధారణతో ఆడదూడలు

**కాటారం పశువైద్యాధికారి డాక్టర్ ధీరజ్**

**మేడిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం**

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో కాటారం మండలం మేడిపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి డాక్టర్ ధీరజ్ మాట్లాడుతూ.. వ్యవసాయంతో పాటు పాడి పశులను పెంచుకోవాలని, ప్రభుత్వం ఆడ దూడలు జన్మించే వీర్యము అందుబాటులో ఉందని, గేదెలకు ఆవులకు కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడ దూడలు జన్మిస్తాయని, దీని ద్వారా పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. దీని విలువ 675 రూపాయలు ఉంటుందని, ప్రభుత్వ రాయితీపై పాడి రైతులకు 250 రూపాయలకే అందిస్తున్నామని కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూపర్వైజర్ రాఘవ, వెటర్నరీ అసిస్టెంట్ రాజశేఖర్ , గోపాల మిత్రులు పోశాలు, నజీమ, పశు మిత్ర, పాడి రైతులు పాల్గొన్నారు.

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

**-హర్షం వ్యక్తం చేసిన నాయకపోడ్ కులసంఘ నాయకులు**

**-మాడా కార్యాలయ పున:ప్రారంభంపై గిరిజన ప్రజల హర్షం**

*మహాముత్తారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని మహదేవపూర్ మండలకేంద్రంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో రెవెన్యూ కార్యాలయంతో పనిచేస్తున్న పైఅంతస్థులో చేర్చిన కింది కార్యాలయాలైన ఏటిడబ్ల్యుఓ, జీసీసీ మేనేజర్ భూపాలపల్లి, భూపాలపల్లి ప్రాంతంలో అభివృద్ధి పనులను సమీక్షించడానికి డిప్యూటీ ఈఈ, ఏఈ, టిడబ్ల్యు ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాలను పున:ప్రారంభించడం పట్ల టీపిసిసి సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, నాయకపోడ్ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రామచంద్రం, మండల అధ్యక్షులు రామినేని వెంకట్రాజం శనివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కావున కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పరిసర ప్రాంతాల గిరిజన ప్రజల సౌకర్యార్థం మహదేవపూర్ ప్రాంతంలో కార్యాలయాల ఏర్పాటుకు చొరవ చూపిన మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు నాయకపోడ్ సేవా సంఘం తరపున వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గిరిజన పౌరులైన తమకు కార్యాలయంలో తమ ఆర్జీల కోసం వారంతో గిరిజన దర్బార్ ప్రణాళిక ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా హత్యకేసులో నిందితుడి అరెస్ట్..

**-అక్రమ సంబంధం డబ్బులతోనే హత్యకు గల కారణం**

**-వివరాలు వెల్లడించిన కాటారం సిఐ నాగార్జున రావు**

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంకుషాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన మహిళా హత్య కేసు కాటారం పోలీసులు చేధించి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మృతురాలు శైలజకు నిందితుడు ఇనుగాల రమేష్‌కు గత కొన్ని నెలల నుండి అక్రమ సంబంధం ఉన్నట్లు తెలిపారు. ఈక్రమంలో శైలజ గత కొన్ని నెలల నుండి రమేష్‌ని దూరం పెట్టడంతో తనకు ఇవ్వాల్సిన డబ్బులు కావాలని శైలజ రమేష్‌ని ఇబ్బంది పెట్టినట్లు తెలిపారు. దీంతో ఎలాగైనా శైలజను వదిలించుకోవాలనే నెపంతో శైలజతో డబ్బులు ఇస్తాననని నమ్మబలికి అంకుషాపూర్ శివారు అటవీ ప్రాంతంలోకి పిలిపించుకొని శైలజను గొంతు నులిమి చంపినట్లు కాటారం సిఐ ఈ.నాగార్జున రావు వెల్లడించారు. ఈమేరకు శనివారం నిందితుడు ఇనుగాల రమేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

**ఉత్తర తెలంగాణ మాల మహానాడు**

**రాష్ట్ర అధ్యక్షులు పీక కిరణ్**

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని..ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం కాటారం మండలంలోని పత్రిక విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ.. జరిగిన పార్లమెంట్ సమావేశం లో భారత రాజ్యాంగం రాసినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా యావత్ భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాలకు దిక్సూచి లాగా రాజ్యాంగ రచన చేసి మన భారత దేశ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర సామ్యవాద సెక్యులర్ దేశంగా భారతదేశ ఉండాలని రాజ్యాంగ రచన చేస్తే నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ పేరు పదేపదే అనడం ఒక ఫ్యాషన్ అయిపోయిందని, అదే దేవుని పేరు తెలిస్తే ఏడు జన్మల పుణ్యం వస్తుందని దేశంలో మత చాందసవాదులు మనుధర్మ శాస్త్ర వాదులు మాట్లాడే మాటలు మాట్లాడి రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ ని అవమానించడం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్దంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అమిత్ షా ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగ పీఠికను అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించినట్టేనని కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కేంద్ర హోం శాఖ మంత్రి అమిషాని వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర ప్రభుత్వంని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు బిజెపి పార్టీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వాఖ్యాలను ప్రతి ఒక్కరు ఖండించాలని , భారత రాజ్యాంగాన్ని, దేశ ప్రజలను, మనువాదుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పీక కిరణ్ అన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం గర్వకారణం

**-కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-విద్యార్థులను అభినందించిన షటీల్ క్రీడాకారులు**

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపికైన కాటారం విద్యార్థులను ఆదర్శనగర్ కాలనీ షటీల్ క్రీడాకారులు అభినందించారు. కాటారం మండలకేంద్రమైన ఆదర్శనగర్ కాలనీకి చెందిన మెరుగు వరుణ్, చిన్నాల కార్తీకేయ రెడ్డి స్థానిక మాంటిస్సోరి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో జిల్లా స్థాయి షటీల్ టోర్నమెంట్‌లో వరుణ్ ద్వితీయ స్థాయిలో, కార్తీకేయ రెడ్డి తృతీయ స్థాయిలో నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ మాసంలో 29నుండి హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి షటీల్ టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆదర్శనగర్ కాలనీ షటీల్ క్రీడాకారులు అందరు కలిసి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా ఇద్దరు క్రీడాకారులను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ఆదర్శనగర్ కాలనీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం మండలానికి గర్వకారణం అన్నారు. విద్యార్థులు మొబైల్‌లో గేమ్స్ ఆడటం కాకుండా మైదానంలో క్రీడలు ఆడాలని విద్యార్థులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆదర్శనగర్ షటీల్ టీం క్రీడాకారులు ఆత్మకూరి కుమార్, రమేష్ నాయక్, కుమ్మరి అశోక్, గడ్డం కొమురయ్య, ఊదరి లక్ష్మణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రోజువారి జీవనంలో గణితం ప్రధాన భూమిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :

"రోజువారి జీవనంలో గణితం ప్రధాన భూమిక" అని కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్.భారవిశర్మ అధ్యక్షతన డిసెంబర్ 21వ తేది శనివారం ఉదయం 11గంటలకు విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో శ్రీనివాస రామానుజం అయ్యంగార్ 137వ జయంతి సందర్భంగా ముందస్తుజాతీయ గణిత దినోత్సవం" సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను, పరిశోధకులను, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇతరశాస్త్ర అభివృద్ధికి గణితం కారణం అన్నారు. మనమేధస్సు, మెదడును ఉపయోగించే ఆలోచనవిధానంతో ఒక సామాన్య వ్యక్తికూడా గణితం అన్వహిస్తున్నాడు అని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి



మాట్లాడుతూ తన నేటిమన ఆవిష్కరణలకు గణితం మూలఅన్నారు, ఎన్.ఐ.టి గణిత శాస్త్ర విభాగ సహా ఆచార్యులు డాక్టర్ ఈ. సత్యనారాయణ "డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, అప్లికేషన్స్" అనే అంశం పై విస్తృత ఉపన్యాసం చేసారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుమలదేవి, డాక్టర్, ఎల్. పి.రాజ్ కుమార్, డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్యతోపాటు పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లహరి పబ్లిక్ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 21

శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా లహరి పబ్లిక్ స్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ రవి చందర్ గారు మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ భారతదేశంలో తమిళనాడుకు చెందిన ఈ రోడ్డు పట్టణంలో జన్మించాడు. తన 1987 డిసెంబర్ 22వ తేదీన జన్మించారు.తన పదహారో వేటనే గణితశాస్త్రంలో విశేష ప్రతిభను కనబరిచారు.కానీ అతని విశేష ప్రతిభకు అంత ప్రోత్సాహం లభించలేదు, కానీ కేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన గణిత శాస్త్రవేత్త హార్డీ ఇతని ప్రతిభను గుర్తించి, తన వద్దకు రప్పించుకున్నాడు, ఆ తరువాత అతను అనేక గణిత సిద్ధాంతాలను తెలియపరిచారు.పిల్లలకు గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ యొక్క గణితంలోని మేలుకోలు ప్రతిభాపాటవాలను చాటి చెప్పిన జాతీయ గణిత మేధావి, పుట్టినరోజు పురస్కరించుకొని, స్కూల్ పిల్లలకు గణితంలోని గుర్తులను పిల్లలకు అర్థమయ్యే విధంగా చార్ట్ రూపంలో గుర్తులను పిల్లలకు అన్వయిస్తూ, చేతన్ శ్రీనివాస రామానుజన్ అయ్యర్ గా, ఆయేషా మహీన్, రాజేశ్వరి, అకిత, నీది శ్రీ, వరుణ్ కుమార్, ఖచ్చిత వర్గములుగా, నక్షత్ర, అక్షయ, దివ్య, భిన్న



రూపాలుగా,ఐశ్వర్య, సింధుజ, లాస్య,స్థాన విలువ పట్టికగా, రిషిత యశ్విత సహస్ర గుణకార పుష్పాలుగా, దేవాన్ష్ ఆఫీస్ పాషా బేసి సరిసంఖ్యలు,వెంకటేష్, షాహిద్ అఫ్రీద్,రక్షిత్, రిషి వర్ధన్, సాత్విక్, యశ్వంత్, సాయి వర్షిత్,కార్తికే య, ఉదయపాల్, అవరోహణ సంఖ్యలుగా, రీమా శ్రీ మీనాక్షి నిహారిక, దేవసేన నిత్యశ్రీ రాజేశ్వరి, నక్షత్ర వేదశ్రీ తేజశ్రీ నిత్యశ్రీ ఆరోహణ సంఖ్యలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయిని ఉమారాణి,ఉపాధ్యాయులు, సబిత, స్వాతి, భాగ్యలక్ష్మి, శ్రవం తి,అనురాధ,అన్నపూర్ణ,జ్యోతి, స్వర్ణలత, జీరీనా, పూజ పాల్గొన్నారు

## బిజెపి నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

హసన్ పర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త.

దేశ అభివృద్ధిలో భాగంగా 2021 సంవత్సరంలో రాష్ట్రానికి కేటాయించిన స్మార్ట్ సిటీ నిధులను ప్రస్తుత వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య లు ఎంతో చొరవతో వెనక్కి వెళ్లిన నిధులను తిరిగి తెచ్చారని, ఇది మరిచి 66వ డివిజన్ భాజపా నాయకులు, కార్పొరేటర్ తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనుపర్తి కిరణ్, మాజీ జడ్పిటిసి వింజమూరు వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. శనివారం అంబాల రోడ్డు సమీపంలో గల అమిత్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు .నాలుగు సంవత్సరాల పాటు దమ్మిడి పనిచేయని కార్పొరేటర్ 5 కోట్ల వర్కులు తెచ్చామంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని వారు ఎద్దేవా చేశారు. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పడ ం మన బాధ్యత, కానీ నిధులు రావడానికి కష్టపడ్డ వారిని మరిచి, సంబంధం లేని వ్యక్తులను పొగడడం వారి రాజకీయ నైతికతను తెలుపు తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు, ఇదే 66వ డివిజన్ పలు కాలనీలో సుమారు మూడు కోట్ల నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పనులు చేపట్టిన సంగతి స్థానిక కార్పొరేటర్ కు తెలియదా అని



వారు ప్రశ్నించారు. నిజంగా కార్పొరేటర్ డివిజన్ లో అభివృద్ధి చేసినట్లయితే దానిపైన శ్వేతపత్రం విడుదల చేయాలని డివిజన్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా డివిజన్ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు ఆదరిస్తారు కానీ, తప్పుడు ప్రచారం చేసుకుంటే ఆదరించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, ఉపసర్పంచ్ లు బల్సుకూరి శ్రీనివాస్, గొర్రె రమేష్, సీనియర్ నాయకులు అరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ నరసింహా రాములు, తాళ్ల మధు, జన్ను రవీందర్, వీసం సురేందర్ రెడ్డి, గొర్రె కిరణ్, దాడి సాంబయ్య, వేల్పుల సదానందం, సాయిని రామరాజు, బిగుల్లా సురేష్ ,శశి, పెద్దమ్మ సురేష్, వల్లాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర నాయకత్వం తమపై వెల్లడించాలి

డిసెంబర్ 21, ప్రభాతవార్త బాలసముద్రం : టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం (2 సంక్షేమ సంఘాలు) ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర నాయకత్వం తమ వైఖరిని వెల్లడించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ గడ్డం తిరుపతి అన్నారు. ఎస్సీ వర్గీకరణపై నిర్దిష్టమైన, తాజా వైఖరిని వెల్లడించాలి ఎందుకు అనగా రాష్ట్రంలో టీజీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్సీ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ వర్గీకరణ అంశం పరిధిలోని వారే కనుక రాష్ట్ర నాయకత్వం ఏకసభ్య కమిషన్ కు వారి వారి అభిప్రాయాలను సమర్పించే విధంగా నాయకత్వం చొరవ తీసుకొని వారి నివేదిక సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలి, అది ప్రజాస్వామ్యంబద్ధంగా. సంఘం నిర్మాణంలో నా యకత్వ బాధ్యతలలో మీ పదవులు వాటాలుగా పంచుకొని సంఘాన్ని నడిపిస్తారు అని అన్నారు. మరి అలాంటప్పుడు మీ పదవులకు ఎస్సీ వర్గీకరణ అవసరం ఉంటుంది కానీ ఉద్యోగులకు ఎస్సీ వర్గీకరణ ఉండకూడదా ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అదే న్యాయమైన వాటాల ప్రకారం వర్గీకరణ న్యాయ సూత్రాలకు అనుకూలంగా కార్మికులను ఎందుకు సిద్ధం చేయలేకపోతున్నారు? మీ వైఖరిని ఎందుకు వెల్లడించలేకపోతున్నారు? ఈకార్యక్రమంలో గడ్డం తి రుపతి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జోనల్ కన్వీనర్, మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టు స్వామి ,ఆకారపు మురళి , తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సత్కారం చేసిన ముదిరాజ్ కుల పెద్దలు

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 21

పేర్కవేడు గ్రామానికి చెంది నషాపురం సాయిలు రాయపర్తి మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా పెరిక వేడు గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల బాంధవులు పెద్దలు, షాపూర్ సాయిలును శాలువాతో సత్కారం చేసినారు. ముదిరాజ్ కులాభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని శాపురం సాయిలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ నాయకులు. తీగల సాయిలు,సుతారి యాదగిరి,చిన్నాల రాజాబాబు బండి రాజేంద్రప్రసాద్,గడ్డం సుధాకర్, గొడుగు యాకయ్య, నిమ్మల రాజు,ఊగ సుధాకర్ ఆళ్ల వెంకన్న, కొండ సైదులు ఆళ్ల శీను ఎండి రఫీ ఆకారపు ఎల్లయ్య తదితరులు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.



# హన్మకొండ వార్త

## కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వంపైన ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేస్తూ శనివారం సిపిఎంపార్టీ తెలంగాణ రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు తెలంగాణ ఆల్‌యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ తరఫునుంచి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఏసి చైర్మన్ కేయూ అధ్యాపకుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల్లో 1445మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారని, రెగ్యులరైజేషన్కు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే వేతనాలు చెల్లిస్తున్నారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను ఏ విధంగా రెగ్యులరైజ్ చేశారో, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసు కూడా రెగ్యులరైజ్ చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మారెగ్యులరేషన్ ఆలస్యమైతే తక్షణమే మాకు యూజీసీ సెవెంత్ పే ప్రకారం బేసిక్,డి.ఎ.హెచ్.ఆర్. ఎ తోపాటు మూడుశాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని మీరు ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళ పీజీ కళాశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :



యూనివర్సిటీ మహిళా కళాశాలలో ప్రపంచ ధ్యానదినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుశ్రీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సీనియర్ టీచర్ సంజీవ్ మాట్లాడుతూ రూపాయిఖర్చు లేకుండా రోజుకు ఒక గంట మనది కాదనుకొని యోగ ధ్యానం వ్యాయామాలపై దృష్టి కేంద్రీకరిస్తే వందేళ్ల ఆనందకరమైన నిండుజీవితం మనదే అవుతుందని చెప్పారు. రమణప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంత ప్రగతిశీలక తెలంగాణ సమాజ నిర్మాణానికి ధ్యానం ఒకమార్గమని అన్నారు. మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుశ్రీ మాట్లాడుతూ అంతర్గత వికాసానికి ధ్యానం ఒక సాధనమని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ఏకాగ్రత పెంపొందుంతుంది

ప్రభాతవార్త సుబేదారి:

ధ్యానంతో ఏకాగ్రత పెంపొందుంతుంది మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రభాతవార్త సుబేదారి:వరల్డ్ మెడిటేషన్ డే సందర్భంగా వడ్డేపల్లి బండ్ పై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ధ్యానం మనిషి జీవితంలో అనేక మార్పులకు దోహదపడుతుందని అన్నారు ధ్యానం తో మానసిక ప్రశాంతత లభిస్తుంది ప్రతి ఒక్కరి జీవన శైలి లో ధ్యాన ప్రక్రియను భాగం చేసుకోవాలి అన్నారు.



# తహశిల్దార్ హామీతో జిఏస్పీ రిలే నిరాహార దీక్ష విరమణ



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త,**

గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు సర్వే నెంబరు 27లో 30సంవత్సరాలుగా సాగుచేస్తున్న భూమికోసం గత ఆరు రోజుల నుండి వెంకటాపురం మండల తహశిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టటం జరిగింది. శనివారం వెంకటాపురం తహశిల్దార్ ఆదివాసీల రిలే నిరాహార దీక్షలకు విచ్చేసి కొమురం భీం కాలనీ ఆదివాసీలకు 2 జనవరి 2025 న పూర్తి సర్వే చేసి మీ భూమి మీకే అప్పగిస్తానని వెంకటాపురం తహశిల్దార్ హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించడం జరిగింది ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ 5 షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఆయన అన్నారు. కొమరం భీం కాలనీ ఆదివాసీలు గత 30సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమిని గిరిజనేతరులకి ఇవ్వాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. నిరుపేదలైన ఆదివాసీలకు ఏజెన్సీలో సాగు చేసుకొనే హక్కులు లేవా అని అయన ప్రశ్నించారు. వెంకటాపురం మండల తహశిల్దార్ హామీతో దీక్షలను విరమిస్తున్నామని, లేని పక్షంలో మరల ఇదే సమస్యపై రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు. ఆదివాసీల కోసం అమరణ నిరాహారదీక్ష కి కూడా సిద్ధమని ఆయన హెచ్చరించారు. వెంకటాపురం మండల టౌన్ లో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతర్లు అక్రమ బహుళ అంతస్తులు నిర్వహిస్తున్నారని అయన అన్నారు. అక్రమ భవనం నిర్మిస్తున్న గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు,145 సెక్షన్ నమోదు చేయాలని అని ఈ సందర్భంగా కోరారు. రిలే నిరాహార దీక్షలు విరమణకు మద్దతుగా ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహామూర్తి, ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్, జిఎస్పి ములుగు జిల్లా కమిటీ కోమరంబీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

# హోం మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి

ఎంసీపీఐ యు ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య




**ములుగు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం అంబేద్కర్ సెంటర్ లో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పాలతో పాలాభిషేకం చేసి నిరసన తెలిపిన ఎం సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాజ్యాంగం 75వ సంవత్సరాల సందర్భంగా పార్లమెంటులో చర్చలు జరుగుతున్న సమయంలో అమిత్ షా అంబేద్కర్ను ప్రదేపదే తలుసుకునే కంటే దేవుడుని తలుసుకుంటే ప్రజలకు ముక్తి కలుగుద్ది అని స్వర్గం పోవచ్చు అని మాట్లాడిన మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయని అన్నారు. భారతదేశ పార్లమెంటులో ప్రభుత్వ ప్రతినిధిగా హోం మంత్రిగా ఈ దేశ ప్రజలకు పనికిరాని మంత్రిగా ఆయన యొక్క మాటలు వింటే అర్థమవుతుందని అన్నారు. రాజ్యాంగం ద్వారా 140 కోట్ల ప్రజలకు హక్కులు సమానత్వం దేశ సమగ్రత సారబోమతం కాపాడుతున్న రాజ్యాం గాన్ని రచించిన అంబేద్కర్ ను విమర్శించడం అంటే ఈ రాజ్యాంగంపై బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగానే హోం మంత్రి మాట్లాడి ఉంటారని అన్నారు. స్వాతంత్ర అనంతరం ప్రజలు ఈ రకంగా తమ యొక్క ఆర్థికంగా ఉద్యోగ పరంగా రాజకీయపరంగా సమానత్వం సామ్యవాదం సెక్యులర్ రాజ్యాంగం కల్పించిన అక్కులేనని అన్నారు ఈ భూమి మీద మనిషికి కనీస అవసరాలు తీర్చేది రాజ్యాంగం కల్పించిన ప్రభుత్వ యంత్రాంగం కోర్టులు జైలు హక్కులు విద్య వైద్యము ఉపాధి మానవుని యొక్క కనీస హక్కుగా ఈ రాజ్యాంగం కల్పించడం మూలంగా దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు లబ్ధి పొంది జీవన ప్రమాణం పెరుగుతుందని అన్నారు. అగ్రవర్ణాలైనా మానువాదులు వర్ణ వ్యవస్థ కుల వ్యవస్థ నిర్మాణం కోసం బానిస వెట్టిసాకిరి సిద్ధాంతం కలిగిన బిజెపి అధికారం మీద మూడోసారి వచ్చిన తర్వాత మరింత రాజ్యాంగం మీద కుట్రబుద్ధితో మార్చాలని పార్టీ యొక్క కార్యక్రమంలో భాగంగానే ఈ విధంగా మాట్లాడి తన యొక్క కుట్రబుద్దిని బయటికి వెళ్లబుచ్చారని అన్నారు. దేశంలో రాజ్యాంగం లేకముందు వర్ణ వ్యవస్థ కుల వ్యవస్థ సాగించిన క్రూరమైన కట్టుబాట్లు దోపిడీ బానిసత్వం కొనసాగిందని హక్కులు లేని పౌరులుగా జీవించారని ముఖ్యంగా వర్ణ వ్యవస్థలో సూరుద్ధులైన బీసీలు ఎటువంటి ఆస్తులు మంచి పేర్లు చదువు కలిగి ఉండద్దని వర్ణ వ్యవస్థ ఆర్యులు క్షత్రియులు క్రూరమైన కట్టుబాట్లతో శ్రమనంత దోసుకున్నారని అన్నారు. రాజ్యాంగం బాబా సాహెబ్ నిర్మించిన రాజ్యాంగం ద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో ఆత్మగౌరవంతో బతుకుతున్నారని అన్నారు. అమిత్ షా రాజ్యాంగం రాసిన బాబా సాహెబ్ ను ఓర్వలేకనే దుర్మార్గమైన ఆలోచన బయటపడిందని భూమ్మీద ప్రజలకు కోడుగుడ్డు ఉపాధిని కోరుకుంటున్నారని కనిపించని దేవుడు స్వర్గము నరకము ఎవ్వరికీ అవసరము లేదని ఒకవేళ అమిత్ షాకు అక్కరుంటే వెంటనే రాజీనామా పెట్టి స్వర్గం ఎక్కడున్నదో వెళ్లిపోవాలని డిమాండ్ చేసినారు.

# జాతీయ సైన్స్ ఫేర్ కు వెళ్లే విద్యార్థులకు డిఎన్ఆర్ ట్రస్ట్ చేయూత

**ములుగు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ కు వెళ్లే విద్యార్థులు కు డిఎన్ఆర్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్ల5య1వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని (ఆర్బివిపి) సైన్స్ ఫెయిర్ 2024 ప్రదర్శనకు ములుగు జిల్లా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామన్న గూడెం విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు హర్యానాలో నిర్వహించబడే జాతీయస్థాయి సైన్స్ ఫేర్ కు ములుగు జిల్లా జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాలలోని శ్యాంసుందర్ రెడ్డి బయోసైన్స్ ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గార రక్షిత, గార మైథిలి విద్యార్థులచే తయారుచేయ బడినటువంటి " ఇంటలిజెంట్ ఆల్కహాల్ డిటెక్షన్ వెహికల్ అలర్ట్ సిస్టం ఫర్ డ్రైవర్స్ " అనే ఎగ్జిబిట్ జాతీయస్థాయికి ఎంపిక కాబడిందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులను వారి గైడ్ టీచర్ శ్యాంసుందర్ రెడ్డి ని మరియు వారిని ప్రోత్సహించినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి అయిన కొయ్యడ మల్లయ్య గారిని డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత డి ప్రతాపరెడ్డి గారు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల ఎగ్జిబిట్ ఉన్నతీకరణ కు మరియు ప్రయాణ ఖర్చులకు ప్రతాప్ రెడ్డి గారు రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య గారు డిఎన్ఆర్ ట్రస్ట్ ప్రతాప్ రెడ్డి గారి యొక్క ఔదార్యాన్ని మరియు విద్యార్థులకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ప్రతాప రెడ్డి గారు గారు మాట్లాడుతూ ఈ నూతన అధ్యాయం పాఠశాల విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికి మరియు వారి సృజనాత్మకతను వెలికితీయడానికి ఒక ప్రేరణగా నిలుస్తుందని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా సైన్స్ అధికారి ప్పని జయదేవ్ గారు, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య గారు సంయుక్తంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని ప్రాజెక్టులకు పాఠశాల అన్ని విధాలా సహకారం అందిస్తుందని, రక్షిత మరియు మైథిలిల విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి, వారు కూడా శాస్త్రీయ రంగంలో తమ ప్రతిభను చాటుకోవడానికి ప్రోత్సహిస్తుందని ఆశించారు. మరియు జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ లో వారి ప్రదర్శనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ప్రాజెక్టు దేశానికి గొప్ప సేవ చేస్తుందని ప్రధానోపాధ్యాయులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విజయం వెనుక ఉన్న కృషిని గుర్తిస్తూ, పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు మరియు డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత ప్రతాపరెడ్డి గారికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం జెడ్పి హెచ్ ఎస్ రామన్నగూడెం పాఠశాల పేరు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని అందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.





# ములుగు వార్త

## సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్లో గణిత విజ్ఞాన ప్రదర్శన

**ములుగు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో గణిత విజ్ఞాన ప్రదర్శన జరిగింది ఈ ప్రదర్శనకు ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ను తిలకించి వారి ప్రతివన అభినందించారు.

## గణితంలో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ములుగు డిఎస్పి ఎన్ రవీందర్

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్




**ములుగు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** గణిత శాస్త్రంలో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ములుగు డిఎస్పి ఇన్ రవీందర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్లు అన్నారు. జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని ములుగు పట్టణంలోని సెంట్ ఆంథోనిస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత విజ్ఞాన ప్రదర్శనలో వారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ఎగ్జిబిషన్ తిలకించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నిత్యజీవితంలో చదువులతో పాటు ఆటల్లో రాణిస్తూ అలాగే పరిశోధనలు కూడా చేస్తూ ఉన్నతమైన స్థాయికి ఎదిగి కుటుంబానికి చదువుకున్న పాఠశాలకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ కవితా రెడ్డి హెడ్మాస్టర్ కందాలే రమేష్ డైరెక్టర్ బొల్లం రవి స్థానికము వెంకటప్ప రెడ్డి ఎల్ల మధుసూదన్ హాజరైనారు. అనంతరం గణితంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## రైతులు సాగు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

**ములుగు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అన్నంపల్లి గ్రామ సమీపంలోని పంట పొలాలలో రైతులనుద్దేశించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ సాగునిరు విత్తనాల చట్టం గురించి, పురుగు మందుల చట్టం గురించి, రైతుల సాగు చట్టాలు మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, డి.ఎల్. ఎస్. ఏ. సిబ్బంది మరియు రైతులు , తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు.**

**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 21(ప్రభాత వార్త).** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరు వైద్యాధికారి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్లు, హెల్త్ ఎడ్యుకేటర్, హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎం లు మరియు ఆశా కార్యకర్తలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సమీక్ష సమావేశాన్ని, ఏటూరునాగారం లోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో నిర్వహించారు. సమావేశం లో సిబ్బందిని ఉద్దేశించి జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కువ సంఖ్యలో ప్రసవాలు అయ్యేటట్లు చూడాలని సిబ్బందిని కోరారు. అదే విధంగా గర్భిణీ స్త్రీల నమోదు 100 ఉన్నందున సిబ్బందిని అభినందిస్తూ, నమోదైన గర్భిణీ స్త్రీల లో రక్తహీనత గల వారిని గుర్తించి వారిపై ప్రత్యేకమైన శ్రద్ధతో నాణ్యమైన వైద్య సేవలు అందించి, సుఖవంతమైన ప్రసవాలు జరిగేటట్లు చూడాలని సిబ్బందిని కోరారు. అబార్షన్లకు గల కారణాల సమాచారాన్ని తెలుసుకొని భవిష్యత్తులో తిరిగి మళ్లీ అబార్షన్లు జరగకుండా చూడాలని సిబ్బందిని కోరారు. జాతీయ అసంక్రమిక వ్యాధుల వ్యాధులు, మధుమేహము, హైపర్ టెన్షన్ మూడవ విడత స్క్రీనింగ్ 100 కావాలని, మొదలు అబా కార్డు క్రియేషన్, ఫాలోప్, స్క్రీనింగ్ చేయాలని సిబ్బందికి తెలిపారు. జాతీయ టీబీ నియంత్రణ కార్యక్రమము లోని భాగంగా ప్రతి ఆశా నెలకు 10 తేమడా పరీక్షలు చేసినప్పుడే టీబీ నోటిఫికేషన్



పెరుగుతుందని టిబి వ్యాధిగ్రస్తులను ప్రత్యేకమైన నిక్షయ్ పోర్టల్ నమోదు చేయాలని, టీబీ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ గావించి రెగ్యులర్గా మందులను వాడేటట్లు చూడాలని సిబ్బందికి తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో, సరియైన సమయంలో పిల్లలకు టీకాలు ఇవ్వాలని, ముందస్తుగా డ్యూ లిస్టు, తయారు చేసుకొని టీకాలు ఇచ్చే కేంద్రానికి తీసుకు వచ్చి టీకాలు పిల్లలకు ఇప్పించేటట్లు ఆశాలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుమలత, డాక్టర్ మమత, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యమునా, రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, హెల్త్ ఎడ్యుకేటర్ స్వరూప రాణి, సూపర్వైజర్స్ గంగ, ఖలీల్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## మహాసభలు విజయవంతం చేయండి

**వట్టం.జనార్ధన్ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు.**



**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 21(ప్రభాత వార్త).** ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ 9వ రాష్ట్ర మహా సభలు ఏటూరునాగారం లోని గిరిజన భవన్ లో ఈ నెల 22, 23తారీకున నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ పిలుపునిచ్చారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణం లో నిర్వహించిన సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ కో కన్వీనర్ పొడెం రత్నం మాట్లాడుతూ ఎస్టీ లలో వర్గీకరణ కోసం ఆదివాసీలు ఐక్యం గా ఉద్యమించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీలు తమ హక్కులు, చట్టాల అమలు కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఏజెన్సీ ప్రాంత చట్టాల అమలు కోసం ఆదివాసీలు సంఘటితం కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టి రాజబాబు, జిల్లా కార్యదర్శి కాపుల సమ్మయ్య, ఏటూరు నాగారం మండల అధ్యక్షులు సోలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో "రాజీవ్ ఆరోగ్యశ్రీ" అవగాహన సదస్సు

**... ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 21(ప్రభాతవార్త).**



సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూరునాగారం ఆధ్వర్యంలో ఐటిడిఏ లో పనిచేస్తున్నటువంటి దినసరి వేతన ఉద్యోగస్తులకు ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన సదస్సు జరిగింది. ఐటీడీఏ లో పనిచేస్తున్న 48 మంది దినసరి ఉద్యోగుల కు ఆరోగ్యశ్రీ సౌకర్యం కల్పించాలని ఐటీడీఏ ఆరోగ్యశ్రీ ఉన్నతాధి కారులను ప్రాజెక్ట్ ఆఫీసర్ పిలిచి ఆరోగ్యశ్రీ గురించి అడిగి తెలుసుకున్నారు. శనివారం రోజున అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో 1. శ్రీ సురేష్ బాబు స్టాటిస్టికల్ ఆఫీసర్ ఐటిడిఏ ఏటూరునాగారం 2. శ్రీ కొండలరావు జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఏటూరునాగారం 3. మహేందర్ ప్రోగ్రామ్ మేనేజర్ 4.ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ మేనేజర్ విక్రమ్, 5.టీంలీడర్ సుమన్, 6.ఆరోగ్యామిత్ర కొండా రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ విక్రమ్, టీం లీడర్ సుమన్ లు మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ సంవత్సరానికి 10 లక్షలు సాయం అందిస్తుందని అది ఒక కుటుంబానికి వర్తిస్తుందని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, కాలేయం ఎముకలు సంబందించినవి, పక్షవాతం మొదలగు వ్యాధులు వస్తాయని తెలిపారు. అదేవిధంగా 1835 రోగాలకు ఆరోగ్యశ్రీ స్కీమ్ లో ఉచితంగా వైద్యం అందించబడుతుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేటు దావఖానలు 88 ఉన్నాయన్నారు. ఏ వ్యాధి ఏ హాస్పిటల్లో వస్తుందో తెలిపారు. ఎవరికైనా ఏమైనా ఆకస్మాత్తుగా జరిగిన, హాస్పిటల్ కి వెళ్లిన మొదట మీరు ఆరోగ్య మిత్ర కౌంటర్ దగ్గరికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. ఏమైనా సలహాలు సూచనలు కావాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 104 కు కాల్ చేయవచ్చు అని కూడా తెలియజేశారు. ములుగు జిల్లాలో డయాలసిస్ రోగులు ఉన్నట్లయితే సిఎస్సి ఏటూరు నాగారం నందు డయాలసిస్ సెంటర్ ను సంప్రదించవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్రలు సరస్వతి, రాంబాబు, శివ, ఐటిడీఏ పని చేస్తున్నటువంటి దినసరి ఉద్యోగులు, అధికారులు ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థినిల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం

**జంక్ ఫుడ్ లపై అవగాహమండల విద్యాధికారి గొంది దివాకర్.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలో జెడ్



పి హెచ్ ఎస్ (బాలికల) పాఠశాలలో శనివారం నాడు తల్లిదండ్రుల టీచర్స్ సమావేశం మండల విద్యాధికారి గొంది దివాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి దివాకర్ మాట్లాడుతూ, విద్యార్థునిలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు జంక్ ఫుడ్ లపై అవగాహన కల్పిస్తూ, విద్యార్థినిల తల్లిదండ్రులు వివిధ రకాల తెలంగాణ వంటకాలు పేరెంట్స్ తో తయారు చేయించి ప్రదర్శించడంజరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర పిండివంటలు సర్వపిండి, సకినాలు ,అరిసెలు,గారెలు,నువ్వుల లడ్డు,రాగి లడ్డు,లు మొదలైనవి తయారు చేసి వాటి వలన కలిగే పోషకాల గురించివివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లు, కూరగాయలు, గుడ్లు, మాంసం, చేపలు, అన్ని రకాల ఆహార పదార్థాలు స్వంతగా తయారు చేసుకొని తినాలని అన్నారు. పిల్లలకు జంక్ ఫుడ్ పై కూల్ డ్రింక్స్ ని అలవాటు చేయ కూడదని, పిజ్జా కు,బర్గర్ లకు,జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని విద్యార్థు లకు విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొంది దివాకర్, ఉపాధ్యాయులు రేణుక,వనజ,సుగుణదేవి,వెంకటలక్ష్మి, విద్యార్థినిలు విద్యార్థులవారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# తాడ్వాయి పోలీస్ స్టేషన్ తనిఖీ

**పోలీసులు మెలకువలు నేర్చుకోవాలి**

**ప్రజల్లో మమేకంగ ఉంటేనే ప్రతీవిషయం తెలుస్తుంది**

**రికార్డులు తనిఖీ,, నిబద్ధతగ ఉండాలని సూచనలు**

**తాడ్వాయి ప్రభాతవార్త(డిశంబర్ 21)** ఏజెన్సీ ప్రాంతంలోగల తాడ్వాయి పోలీసు స్టేషన్ ను ములుగు డి.ఎస్ పి రవీందర్ సందర్శించారు. స్టేషన్ ఆవరణలో పలువిషయాలను తెలిపారు. ఎస్సా సి ఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సిబ్బందికి ఆధునికమైన పరిజ్ఞానాన్ని నేర్చుకుని, అందులోని మెలకువలు తెల్సుకోవాలన్నారు. ప్రపంచంలో ఆధునికటెక్నాలజి నడుస్తుందని, పోలీసులం ముందుతరం వారికి ఆదర్శంగ ఉన్నప్పుడె ప్రజలుచేరువలోకి వస్తారు అందేకాకుండా అన్నివర్గాల ప్రజలతో మమేకంగ ఉన్నప్పుడే గ్రామాలలో నేరాలుతగ్గుతాయి. ప్రస్తుతమైతే తాడ్వాయిలో ప్రశాంతమైన వాతావరణం నెలకోవడం పట్లములుగు డి ఎస్ పి రవీందర్ సంతృప్తిని వ్యక్తంచేశారు. అనంతరంస్టేషనలోని రికార్డుల విషయాలను డిఎస్ పీ కి వివరించారు ములుగుజిల్లాలోని ప్రతీపోలీసు స్టేషను పనితీరు అధికారులు విధివిదానాలు పరశీలించగ అన్నిపోలీసు స్టేషన్లకంటే తాడ్వాయి





పోలీసు స్టేషన్ లొపనిచేస్తున్న అధికారులు పైఅధికారులు పట్ల మెలిలేనదవడిక చాలాబాగుందన్నారు. అంతేకాకుండా స్టేషన్ కు వచ్చిన ప్రజలపట్ల అనుసరిస్తున్న పద్ధతి బాగుందని మండలవ్యాప్తంగ జిల్లాకేంద్రానికి వస్తున్న వివిధ్రజాప్రతినిధుల ద్వారతెలుస్తుందని సంతృప్తిచెందారు. సిబ్బంది విధులనిర్వహనకు కావలసిన సామాగ్రివినియోగం చాలాచక్కగ ఉందన్నారు. స్టేషన్ పరంగా గాని సిబ్బందికి ఏమైనసమస్యలు ఉన్నట్లయితె ఈకార్య క్రమంలో ఎ,ఎస్సై చింతనారాయణ, హెడ్ కాన్సిటెబుల్స్ గొంది రవీందర్, వెకన్న, కాన్సిటెబుల్స్ ఆర్మిరమేష్, జాజ సాంబయ్య పూజారిరమేష్, శీనువాస్, మహిళాకానిస్టేబుల్స్ హోంగార్డులు తదితరులు

# టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**ములుగు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలురాజు గారి ఆధ్వర్యంలో ఈరోజు టిఎన్జీవో స్ భవన్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోలురాజు మాట్లాడుతూ శాంతి, అహింసా ప్రతిరూపమైన యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పండుగను ఉద్యోగస్తులు అందరితో కలిసి జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందని, కేక్ కట్ చేసి క్రైస్తవ మతస్తులందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈ వేడుకలలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, హే కుమారస్వామి వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రావు, ములుగు సిటీ యూనియన్ కార్యదర్శి ప్రదీప్, శ్రీవాణి జైసింత , కవిత ప్రసూష , స్నేహ, రవళి మరియు టిఎన్ న్యూస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సేవలను విస్తృతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,డిసెంబర్21,ప్రభాతవార్త:*
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సేవలను జిల్లాలో విస్తృతం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్ వత్సవ్ టోప్పోతో కలసి వారు మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో వరద బాధితులను సందర్శించి వారికి సరుకులు, దుప్పట్లు, వంట సామాగ్రి సకాలంలో అందజేశారని కొనియాడారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకులో సరిపడా రక్త నిల్వలు లేవని స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల



ఆధ్వర్యంలో శిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో మాదిరిగా టిబి వ్యాదితో బాధపడుతున్న వారికి పోషక విలువలతో కూడిన పదార్థాలను మరోక్కసారి అందించాలని అన్నారు. గంగారం మండలంలో 15 నుండి 20సంవత్సరాల చిన్నారులకు పోషకాహారం అందజేయాలని సూచించారు. రాష్ట్ర గవర్నర్, రెడ్‌క్రాస్ అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లాకు ఇచ్చిన అవార్డులు, ప్రశంస పత్రాలను అందజేయడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో రెడ్‌క్రాస్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రు, కోశాధికారి మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, సభ్యులు వెంకన్న, విశ్వేశ్వరరావు, డాక్టర్ సి.హెచ్ సూర్యకుమారి, న్యాయ సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# మారుమ్రోగిన అయ్యప్పనామం

**స్వామియే శరణం,శరణు...శరణు**

**అయ్యప్పలతో రంగనాయకస్వామి ఆలయ ఆవరణం సందడి**

**ఆయ్యప్ప ఊరేగింపు,నగర సంకీర్తనలు గ్రామంలో అధ్యాత్మికం**

**మండల కేంద్రంలో మహాపడి పూజ,అయ్యప్పల సందండి**

*నెల్లికుదురు,డిసెంబర్ 21,ప్రభాతవార్త*
దీక్ష,మాల,నియమాలుః అయ్యప్ప భక్తులు కార్తీకమాసం నుండి మార్గశిర,పుష్యమాసాల వరకు ధృడమైన నియామాలను ఆచిరిస్తూ, బహికమైన సౌకాల్యను సైతం పరిత్యజిస్తూ, మద్య,మాంస, దూపమానంలాంటి వ్యసనాలకు దూరంగాఉంటూ,సా ్వమి చింతనలో స్వామి భక్తులతో సమయం గడుపడం.సాత్వికి జీవనం అవలంబించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు.వీరి ధినచర ్య తెల్లారు ఝూమున్నే లేచి చన్నీటి స్నానం చేయడంతో మొదలౌతుంది.నల్లని వస్త్రాలు,తులసిమాల ధరించి,నుదుటి వీభూతిపై గంధం బొట్టు దరిస్తారు.ప్రతి రోజులు ఎక్కువ బాగం పూజ,భజనాది కార్యక్రమాలతో గడుపుతారు, కటికనేలమీద పడుకుంటారు,అందరినీ స్వామి అని సంబోదిస్తారు. దుర్భాషలకు దూరంగా ఉంటారు.ఇలా ఒక మండలం (41రోజుల)పాటు నియమాలతో గడుపుతూ అయ్యప్పస్వామి దీక్షను కొనసాగిస్తారు. దీక్ష తీసుకోవాల్సిన భక్తులు గురుస్వామి(6సార్లు మాలవేసిన సీనియర్ స్వామి) వద ్దనుండి ఉపదేశంలో మాలను ధరిస్తాడు. మాలధారణ అనంతరం తన శరీరాన్ని భగవంతుని అంకితం చేయాలి. తమకు కనపడే ప్రతి ఒక్కరిని స్వామి ప్రతి రూపాలుగా భావించాలి. అయ్యప్పశరణుఘోషను విడువకూడదు, నిత్యం భజనల్లో పాల్గొనాలి.

అయ్యప్పపూజ విధానంః శ్రీవిఘ్నేశ్వర అన్నపూజ, శ్రీవిఘ్నేశ్వర అక్టోతరశతనామావళి, శ్రీసుబ్రహ్మనే య్శశ్వర స్వామి పూజ, శ్రీసుబ్రహ్మనే య్శశ్వర అక్టోతరశతనామావళి, అయ్యప్పస్వామి అన్నపూజ, అయ్యప్పస్వామి అక్టోతరశతనామావళి, అయ్యప్పస్వామి శరణుఘోష పూజ.

**ఇరుముడి** ః రెండు అరలున్న మూట భక్తులు నెత్తిన పెట్టుకుని మోసుకపోతుంటారు. ఇరుముడిలో టెంకాయలు, వక్కలు, తమలపాకులు, నాణాలు, పసుపు, గంధంపొడి, విభూతి, పన్నీరు, బియ్యం, అటుకులు, మరమరాలు, బెల్లం/అరటిపళ్ళు, కలకండ,అగరవత్తులు,కర్పూరం, మిరియాలు, తేనె, ఎండుద్రాక్ష, తువ్వాలను పెట్టుకుంటారు. వస్తువులను ఇరుముడిగా కట్టుకునే విధానాన్ని 'కెట్టువీరా'లేదా'పల్లికెట్టు' అంటారు.

**స్వామివారి పడిపూజ** ః పడి అంటే 18,ఐతే పద్దెనమిది మెట్లలో18 దైవ రూపాలతోకూడిన అయ్యప్ప అరాధన.

**హరివరాసనం** ః అయ్యప్పవడి పూజలో"హరివరాసనం"లేదా"శ్రీహరిహరత్మాజా ష్టకం"గానం చేయడం సంప్రదాయకం.శబరిమలై ఆలయంలో రాత్రిపూట మందిరం మూసేముందు ఈ స్త్రోత్రాన్ని పాడుతారు.ఈ శ్లోకం అయ్యప్పలకు రాత్రి పడుకునే మందు అయ్యప్పలకు జోలపాటలాంటిది.ఈ శ్లోకం తరువాత స్వామి శరణం అని చెప్పుకొవద్దని చెబుతారు.ఈ స్తోత్రంలో 8 శో ్లకాలున్నాయి. అందులో మెదటిది హరివరానసమ్ విశ్వ మోహానమ్, హరితదీశ్వరమ్ ఆరాద్యపాదుకమ్, అరివిమర్దనమ్ నిత్యవర్తనమ్, హారిహారాత్మకం దేవమాశ్రయే, శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్ప, శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్ప

**భక్తుల శబరిమలై యాత్ర** ః దీక్ష స్వీకరించి నియమాలతో మండల గడిపిన భక్తులు శబరిమలై యాత్ర చేస్తారు.ఈ దీక్ష స్వామి సన్నిధానంతో ముగిస్తుంది.శబరిమలై కేరళలోని పత్తినంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల ప్రాంతం కిందికి వస్తుంది. ఇది సముద్రమట్టానికి 3వేల అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు 18కొండల మద్య కేంద్రీకృతమై ఉంటుంది. ఈ యాత్ర నవంబర్ నెలో మెదలై జనవరి నెలలో ముగుస్తుంది. మండలపూజ (నవంబర్17న) మకరవళక్కు (జనవరి 14న) జరుగుతాయి. కేవలం జనవరి 14న మాత్రమే మకరజ్యోతి దర్శనమిస్తుంది,ఇదే ప్రత్యేకం.

**ఎరుమేలీతో శబరిమలై యాత్ర మొదలు:** శబరిమలై యాత్ర ఎరుమేలీతో మొదలౌతుంది. ఎరుమేలీలో "వావరుస్వామి"ని భక్తులు దర్శించుకుంటారు(అయ్యప్ప పులిపాల కోసం ఆడవికి వెళ్ళినపుడు అతనిని అడ్డగించిన ఒక దొంగ అనంతరం స్వామి సన్నిహిత భక్తుడుగా మారాడు.అదే విదంగా ఎరుమేలీ వద్ద ఉన్న దర్మశాస్త్ర ఆలయంలో అయ్యప్పస్వామి దనుర్బాణాదారియై ఉంటాడు. ఇక్కడ వినాయకుని కూడ ఉంటాడు. ఈయనను కన్నెమాల గణపతి అంటారు.

**స్వామి భక్తుల పాదయాత్ర మొదలు :** కన్నెమాల గణపతి నుండి భక్తుల పాదయాత్ర మొదలౌతుంది.పాదయాత్రకు రెండు మార్గాలున్నాయి. ఒకటి పెద్దపాదం, రెండోవది చిన్నపాదం. పెద్దపాదం దట్టమైన అభయారణ్యాల మద్య ఉన్న కాలీ బాట. అయితే ఎత్తైనా కొండలు,లోయలు ఉండటంతో కాలిబాటలో నడిచివెళ్ళు భక్తులు పడిపోకుండా ఉండెందుగాను స్వామి శరణం అంటు స్మరించుకుంటు వెళ్తారు. ఇలా కాలిబాటన నడుచుకుంటూ వెళ్ళి పెరియానపట్టమ్, చెరియానపట్టమ్ అనే స్ధలాల గుండా దాటి పంబానదిని చేరుకుని పుణ్యస్ధానం ఆచరించి తిరిగి ఇక్కడికి 7కిలో మీటర్ల దూరంలో ఉన్న స్వామి సన్నిధానానికి చేరుతారు. మరోకటి చిన్నపాదం ఇక్కడికి బస్సులు వస్తాయి కనుక ఇక్కడి నుండి అతిసమీపంలో ఉన్న స్వామి సన్నిధానానికి చేరుతారు.

**సన్నిధానం** : భక్తులు పంబానదిలో పుణ్యస్ధానాలు ఆచరించిన పిమ్మట ఇరుముడిని తలపై పెట్టుకుని అయ్యప్పశరణుఘోషతో నీలిమలై అనే కొండమార్గం ద్వార ప్రయాణి స్తారు. కన్నెస్వాములు తమతో తెచ్చిన ఒక బాణాన్ని దారిలో శరణ్‌గుత్తి అనే చోట ఉంచుతారు. ఇక్కడి నుండి అయ్యప్ప సన్నిదానికి కిలోమీటర్ మాత్రమే ఉంటుంది. సన్నిధానం వద్ద ఉన్న 18మెట్లను పదునెట్టా ంబడి అంటారు. 18మెట్లను నమస్కారిస్తూ, శ్రోత్రాలు పఠిస్తూ మెట్లను ఎక్కుతారు. ఇలా స్వామిదర్శనం చేసుకున్న భక్తులకు మెక్షం లభిస్తుందంటారు.

**నెల్లికుదురులో అయ్యప్పల మహాపడిపూజ.....**

స్వామి శరణు..శరణుఘోషతో మార్మోగించిన భక్తులుమండలకేంద్రం భస్టాండ్ సమీపంలోని శ్రీరంగనాయక స్వామి ఆలయ ప్రదేశంలో శనివారం గ్రామ అయ్యప్పభక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాపడి పూజ కార్యక్రమం గ్రామఅయ్యప్ప మండలి నేతృత్వంలో ఉదయం నుండి ప్రారంభమైన అయ్యప్ప నగరసంకీర్తన రథయాత్ర గ్రామంలోని వీధివీధుల గుండా తిరుగుచూ భక్తులు దర్శనమిచ్చాడు అయ్యప్ప.అయ్యప్ప రథానికి వీధివీదుల్లోని భక్తులు టెంకాయలు,నీళ్ళారపోసి హారతి,కార్పురాలిచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సూర్యస్ధమయా నంతరం ప్రారంబమైన మహాపడి పూజ కార్యక్రమంలో విశేషభక్తుల మద్య అత్యతం వైభవోపేతంగా,భక్తి శ్రద్ధలతో అయ్యప్ప మాలాదారులు,అయ్యప్పమంత్రోత్స వాల మద్య నియమనిత్యృష్ణలతో,స్వాముల భక్తి భజనలతో పడిపూజ చుట్టు పరిసర ప్రాంతమంతా అయ్యప్పల ఆధ్యాత్మికత శరణుఘోషతో మారుమ్రోగింది.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నాగేష్

*రఘునాథపల్లి, డిసెంబరు21 ప్రభాతవార్త :*



రెండుకాళ్ళు పనిచేయకపోయిన తలుచుకుంటే ఏదైనా సాధించగలుగుతా అని ధైర్యంతో ముందుకెళ్ళి అనుకున్నది సాధించిన క్రీడాకారుడు వెంగలి నాగేష్. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన వెంగలి నాగేష్ జనగామ జిల్లాలోని మినీస్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సీఎంకప్ పోటీల్లో పారా క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా వారం రోజులపాటు జిల్లా మినిస్టేడియంలో నిర్వహించినటువంటి సీఎంకప్ పోటీల్లో వెల్ది గ్రామం నుంచి పాల్గొని జిల్లాలో ఉత్తమ పారా క్రికెటర్‌గా వాలీబాల్ టీమ్‌లీడర్‌గా రాణించి బంగారు పతకంతోపాటు ప్రశంసాపత్రం అందుకోని రాష్ట్రస్థాయి పారా క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షంవ్యక్తంచేశారు. సీఎంకప్ రాష్ట్రస్థాయి పారా క్రికెట్ పోటీలకు ఎంపికైన నాగేష్ ను పలువురు క్రీడాకారులు, గ్రామస్తులు అభినందిస్తు రాష్ట్ర స్థాయి పోటీల్లో సైతం రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని వారు కోరారు.

## పార్టీ అభివృద్ధికోసం నిబద్ధతతో పనిచేయాలి

**- మాజీ మంత్రి గుండె విజయ రామారావు**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు21 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలు మండలఅధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గుండె విజయరామారావు హాజరయ్యారు. కార్యక్రమంలో 113వ బూత్ అధ్యక్షుడిగా రావుల రమేష్, 110 బూత్ అధ్యక్షురాలుగా ముద్రవేణి రజిత, 156వ బూత్ అధ్యక్షుడిగా రడపాక ప్రదీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం విజయరామారావు మాట్లాడుతూ పార్టీఅభివృద్ధి కోసం ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రధాని నరేంద్రమోడీ పథకాల ద్వారా ప్రజల్లోకి వెళ్లి మంచి నాయకులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. కొత్తగా ఎన్నికైన బూత్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు, సంస్థాగత ఎన్నికల మండలఇన్‌చార్జి కత్తుల లక్ష్మీ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ తౌటి రాజేశ్వర్‌రెడ్డి, చిల్పూరు మండలం బిజెపి అధ్యక్షులు ఉపేందర్‌యాదవ్, వెంకటయ్య, బిక్షపతి, కుమారస్వామి, అంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత విద్యార్థులదే

**- ప్రొ. పెదమళ్ల శ్రీనివాసరావు**

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :*
కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ తమవిధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేశారు. ఈకార్యక్రమానికి అతిథిగా విచ్చేసినటువంటి కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డా.చిర్రా రాజు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తమ విధిగా భావిస్తూ మొక్కల పెంపకాన్ని చేపడుతూ విశ్వవిద్యాలయాన్ని పచ్చదనంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ మోహన్, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం..చర్లపల్లి పాఠశాల లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**నడికుడ,డిసెంబర్ 21,ప్రభాతవార్త**

నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారంగా ఫుడ్ ఫెస్టివల్ ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి గ హాజరై ప్రతిరోజు పిల్లలకు పౌష్టికరమైన ఆహారాన్ని చిన్నప్పటి నుంచి పిల్లలకు అందించినట్లయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుతారని తల్లిదండ్రులతో అన్నారు. ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే అన్ని రకాల కూరగాయలను ఆకుకూరలను ,పప్పులను తినే విధంగా తినే విధంగా రుచికరమైనటువంటి భోజనాన్ని అందించాలని, అప్పుడే వారి మానసిక ఎదుగుదల బాగుంటుందని, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లులు తెచ్చినటువంటి వివిధ రకాల వంటకాలను పరిశీలించి బాగుందని కితాబిచ్చారు. ఫుడ్ ఫెస్టివల్ లో బిర్యాని, చికెన్, వెజిటేబుల్ బిర్యాని, పులిహోర, దద్దోజనం, బెల్లన్నం,కరివేపాకు రైస్, గోంగుర పచ్చడి వివిధ రకాల కూరగాయలు తో తయారు చేసిన కూరలు ,రాగిసంకటి, సర్వపిండి, పేలాల ముద్దలు, తల్లులు తీసుకువచ్చారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, కంచ రాజు కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, తల్లిదండ్రులు పున్నం చందర్, మహేందర్, శివకుమార్, హరిత, నాగరాణి, స్వప్న, కవిత, సుచిత, కోమల, రమ ప్రవళిక, స్రవంతి, శివాని, అంజలి, పాల్గొన్నారు.



## రైతులు బ్యాంకు పథకాలను వినియోగించుకోవాలి

### ఎస్బీఐ రీజనల్ మేనేజర్ అబ్దుల్ రహీం

**నడికూడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

నడికూడా మండలంలోని రైతులు బ్యాంకు పథకాలను వినియోగించుకోవాలని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం కోరారు. పరకాల ఎస్ బి ఐ శాఖ ఆధ్వర్యంలో నడికూడ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతు దినోత్సవం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిధి గా పాల్గొన్న రీజనల్ మేనేజర్ రహీం మాట్లాడుతూ బ్యాంకు ఋణం తీసుకోవడంతో పాటు చెల్లించడం ముఖ్యం అని, చెల్లించలేని పరిస్థితి లో ఉంటే బ్యాంకు అధికారులను కలిసి ఇబ్బందులు చెప్పుకోవాలన్నారు. బ్యాంకు లు, రైతులు ఎప్పటికి వుంటాయని రైతులు వాటిని తమదిగా భావించి సేవలు పొందాలని ఆర్. ఎం. కోరారు. తక్కువ వడ్డీ తోటి రైతులకు పంట రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేయడం మానెస్తే ప్రజలకు ఆహార ధాన్యాల కొరత వస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకు లు అందిస్తున్న పథకాల తో వ్యవసాయం లో రాణించాలని కోరారు. రైతులు తమ కుమారులను కూడా సాగు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ఈ సందర్భంగా నడికూడా గ్రామస్తులు గ్రామం లో బ్యాంకు బ్రాంచ్ లేదా ఎటిఎం ఏర్పాటు చేయాలని ఆర్ ఎం కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐదుగురు రైతులను సన్మానించారు. మూడు మహిళా సంఘాలకు లోన్ మంజూరు చెక్ లను ఆర్ ఎం అందించారు. ఎ పి ఎం రమా దేవి, వరంగల్ చీఫ్ మేనేజర్ త్రివేణి, పరకాల బ్రాంచి మేనేజర్ సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మన అగ్రిటెక్ లో వైభవంగా అయ్యప్ప పడి పూజ

### అయ్యప్ప నామస్మరణతో మారు మోగిన ఎనమాముల మార్కెట్

### అయ్యప్ప పాటలు,భజనలతో పులకరించిన భక్తులు

### మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్

**వరంగల్ క్రైమ్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన ఎనమాముల మార్కెట్ అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఎనమాముల మార్కెట్ లోని అపరాల యార్డ్ లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్పబడిన మన అగ్రిటెక్ సంస్థ వ్యవస్థాపకులు పాషికంటి నాగజ్యోతి రమేష్ దంపతుల ఆద్వర్యంలో మన అగ్రిటెక్ లో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ మహోత్సవం కన్నులపండుగగా జరిగింది. ఈ సందర్భంగా అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ అయ్యప్ప స్వామి వారి పేటతుళ్ళి చేసుకుంటూ స్వామి వారి కుటీరానికి తీసుకొచ్చి అయ్యప్ప సన్నిదిలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఎనమాముల వ్యవసాయ మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల విచ్చేసి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామ స్మరణలో సుమారు వెయ్యి మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. గురుస్వాములు శ్రీ రాం శర్మ తో పాటు పలువురు గురు స్వాముల సమక్షంలో మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ వారి సిబ్బంది మునుకుట్ల సందీప్, ఉపేందర్ స్వాముల తోపాటు మాలదరణ చేసిన అయ్యప్పలు అత్యంత నిష్ఠతో అయ్యప్ప స్వామికి పంచామృతాలు, వివిధ రకాల పండ్లు,పూలతో అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం అయ్యప్ప స్వాముల బీక్ష, ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా లభించి ఇలాగే రైతులకు సేవ చేసే అవకాశం అయ్యప్ప స్వామి కల్పించాలని మన అగ్రిటెక్ అధినేత రమేష్ ఆ అయ్యప్పను వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన గురుస్వాములు, అయ్యప్ప స్వాములకు, భక్తులకు పాషికంటి రమేష్ దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సామూహిక హనుమాన్ చాలిస్ 12వ హనుమాన్ ఆలయవార్షికోత్సవం

**భీమదేవరపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

కొప్పూరు గ్రామంలోని పంచ ముఖ ఆలయ 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ కాసం రమేష్ తెలిపారు. శనివారం రోజున ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొప్పూరు గ్రామానికి చెందిన కొందరి ప్రముఖులతో కలిసి 2007లో ఆలయం నిర్మించామని ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో వార్షికోత్సవం నిర్వహిస్తామని ఈ12 వార్షికోత్సవం స్వామి మాదానంద సరస్వతి ఆశీస్సులతో 1000 మంది హనుమాన్ మహిళభక్తులతో సామూహిక హనుమాన్ చాలిస్ పఠనం చేయడం వల్ల హనుమాన్ యశస్సులతో శక్తి లభిస్తుందని నమ్మకంతో చాలిస్ చదువుతున్నామని అన్నారు.1001 భక్తులతో హనుమాన్ చాలిస్ చదవడం వల్ల బొంబాయి చెందిన విజువల్ రికార్డ్ అవార్డు ఆలయం కు లభిస్తుందని తెలంగాణలో మొట్టమొదటిసారిగా పంచముఖ ఆలయంలో హనుమాన్ చాలిస్ చదవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు గద్ద సమ్మయ్య వెంకటేష్ తిరుపతి రమాదేవి పాల్గొన్నారు



# వరంగల్ వార్త

## క్రీస్తు బోధనలు అనుసరణీయం మున్సిపల్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మేయర్

**వరంగల్ క్రైమ్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో మున్సిపల్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జే ఏ సి కోశాధికారి స్వర్జన్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



తో కలిసి మేయర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బల్దియా పరిధి లో 66 డివిజన్ లలో గల చర్చ్ లకు లైటింగ్ శానిటేషన్ సౌకర్యాల కల్పనతో పాటు కనీస మోలిక వసతులు కల్పించడం జరుగుతుందని అలాగే దసరా రంజాన్ పండుగలకు కూడా కార్పొరేషన్ తరపు నుండి ఇదే తరహాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రిస్మస్ పండుగ ను ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇటీవల ముఖ్యమంత్రి నగర పర్యటనను విజయవంతం చేశారని ఇందుకోసం కృషి చేసిన కమిషనర్ ను, అధికారులను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండగ ప్రజలందరి జీవితాల్లో విజయాలు తీసుకురావాలని క్రిస్మస్ వేడుకలలో అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని పండగ సందర్భం గా ఉద్యోగులకు కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్ ను కమిషనర్ మేయర్ సంయుక్తంగా కట్ చేశారు. ఈ సందర్భంగా దైవ సందేశకులు డా. కే.కురియన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్ ఎస్ఈ ప్రవీణ్ చంద్ర డిఎఫ్ఓ శంకర్ లింగం పిఆర్ఓ ఆయూబ్ అలీ ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎంహెచ్ఓ డా. రాజేష్ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు మేకల దేవేంద్ర ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నాగుల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి వరికాల ఆదాం బొక్క ఎలియ పాల్గొన్నారు



# డివైడర్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌పై క్రిమినల్‌కేసులు పెట్టాలి

**-నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

*జనగామ టౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలో సుందరీకరణల కోసం చేపట్టిన సెంటర్ డివైడర్ పనుల నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకమైన సిమెంటు, ఇసుకతో నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులుపెట్టి ఆ పనులు జరిగిన సమయంలో విధులు నిర్వహించిన మున్సిపల్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వివిధ కూడలిలో సెంటర్ డివైడర్ల పనులు హనుమకొండ రోడ్డు సూర్యాపేట రోడ్డు, సిద్దిపేట రోడ్డు, హైదరాబాదు రోడ్డు డివైడర్లను సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు



ప్రకాష్ అధ్యక్షత వహించగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో 20కోట్ల రూపాయలతో చేపట్టిన సెంటర్ లైటింగ్ డివైడర్ నిర్మాణం కోసం డబ్బులు రాగా ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించిన కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు రికవరీ చేసి ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పనులు ప్రారంభించిన 2019 సంవత్సరంలోనే సిపిఎం నాణ్యతా ప్రమాణాలు పాటించట్లేదని పత్రికల ద్వారా అలాగే వివిధ ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి ఆనాటి జిల్లా అధికారులకు తెలియజేసిందన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారుల కమిషన్ల కోసం కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చి పనులు చేయించడంవల్ల వారి కమిషన్లు వారు కమిషన్లు కోసం సిమెంటు నాణ్యత లేకుండా క్యురింగ్ నీళ్లు కొట్టకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దండుకున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు మాత్రం ఎటువంటి పర్యవేక్షణ లేకుండా వారి కమిషన్ల కోసం సంతకాలు చేసి బిల్లులు ఇచ్చారన్నారు. తక్షణమే అప్పుడు ఉన్నటువంటి అధికారుల పైన, కమీషనర్ పైన, చైర్మన్ పైన చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని కాపాడాలని డిమాండ్‌చేశారు. కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు రికవర్ చేయకపోతే సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు పెద్దఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అలాగే ఈ విషయం సిబిఐకి ఫిర్యాదు చేస్తామని కోర్టులో ప్రజాప్రయోజనాల రాజ్యమేసి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శులు సభ్యులు ఇర్రి అహల్య, బొట్లశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, నాయకులు తోటి దేవదానం, పట్టణకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## అలంకార ప్రియ విష్ణువు రూపంలో బుగులు వేంకటశ్వరస్వామి

*చిల్పూర్, డిసెంబరు 21 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో, శనివారం అత్యంత వైభవంగా స్వామివారికి ఆ విష్ణుమూర్తికి భక్తులు మనస్ఫూర్తిగా చేసేటటువంటి అలంకరణను స్వీకరించి చూసుకుని సంతోషించి వారిని అనుగ్రహిస్తారు. అందుకేధనుర్మాస ఉత్సవములలో భాగముగా దేవాదాయ ధర్మాదాయశాఖ దేశంఅంతా సుభిక్షంగా ఉండాలంటే రైతు సంతోషంగా ఉండాలి కాబట్టి రైతులు పండించినటువంటి పత్తితో స్వామివారికి విశేష అలంకరణను ఆలయ ఈవో బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారి అనుగ్రహంకోసం భక్తులు అధికసంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, మరియు ఆలయ భక్తులు అధిక స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి అలంకరణ అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణను హన్మకొండ వాస్తవ్యులు మూసిని నరేందర్-లావణ్య నిర్వహించారు.

## సాల్వాపూర్‌లో సర్వే నెంబర్ పరిశీలించిన రెవెన్యూ అధికారులు

*బచ్చన్నపేట, డిసెంబరు21 ప్రభాతవార్త :*



సాల్వాపూర్‌కు మంజూరైన సబేస్టేషన్ తరలిపోకుండా రెవెన్యూ అధికారులు స్థలపరిశీలన చేసి భూమి కేటాయించాలని గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు బండకింది హరిబాబు, తిరుపతిగౌడ్, నాయకులు బత్తిని తిరుపతిగౌడ్ రెవెన్యూ అధికారులను కోరారు. దీంతో శనివారం బచ్చన్నపేట తహసీల్దార్ ఎన్‌టి. ప్రకాష్‌రావు సాల్వాపూర్ గ్రామంలోనే గ్రామశివారులో సర్వేనంబర్ 55లో 23.13ఎకరాలను రెవెన్యూ సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాల్వాపూర్ గ్రాంమలోనే గ్రామ శివారులో సర్వేనంబర్ 55లో 1954నుండి పహాణీలో ప్రభుత్వ భూమి అనే ఉందని,ఫారెస్ట్ కు సంబంధించిన భూమి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బండకింది హరిబాబుగౌడ్, బత్తిని వెంకటేష్, శ్రీకాంత్, బాలచారి, మిద్దెల శ్రీధర్, ఆంజనేయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే

*పాలకుర్తి, డిసెంబరు21 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజక వర్గ కేంద్రంలోని ఓవేడుకల మందిరంలో శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి పాల్గొని సందడి చేశారు. ప్రత్యేక కేక్ కట్‌చేసి క్రైస్తవులకు పంచిపెట్టారు. రానున్న రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గంను మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు. ఇప్పటికే అనేక పనులు పురోగతిలో ఉన్నాయని, మరికొన్ని కీలక పనులు చేసేలా చొరవ తీసుకుంటానన్నారు. వేడుకల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. అన్ని పండుగలకు ప్రాధాన్యత ఇస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అన్నిరంగాల్లో ముందుకు వెళుతుందని తెలిపారు. తొర్రూరు, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ లు తిరుపతి రెడ్డి, ఎల్.మంజుల, తాసిల్దార్ శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

## ప్రతీ ఎకరాకు సాగునీరు

**- రూ.148కోట్లతో కాల్వల మరమ్మతులు**

*రఘునాథపల్లి, డిసెంబరు21 ప్రభాతవార్త :*



దేవాదుల పథకంతో గోదావరి జలాల ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలోని ప్రతీఎకరానికి సాగునీరు అందించడానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేయడం జరుగుతుందని గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. ఎమ్మెల్యే శ్రీహరి ఆదేశాలమేరకు బోయినిగూడెం నుండి కంచనపల్లి మీదుగా నవాబుపేట రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధానకాలువను మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో రాంబాబు, జగదీశ్ చందర్ రెడ్డి కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని కంచనపల్లి, కన్నాయపల్లి, గబ్బెట, కోడూరు, రామన్నగూడెం గ్రామాలలోని 5వేలఎకరాలకు నీరందించే విధంగా కాలువలను పరిశీలించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో కాల్వల మారమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.148కోట్లు విడుదల చేయడం జరిగిందని, కాల్వల ఓటి, తూమ్‌ల ఏర్పాట్లను గుర్తించేందుకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాలువలను పరిశీలించడం జరిగిందన్నారు. మండలంలోని పలుగ్రామాల చెరువులను గోదావరి జలాలతో నింపడం జరుగుతుందని, యాసంగి సీజన్‌లో ప్రతీఎకరానికి సాగునీరు అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇటీవల అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి కుడి ఎడమ కాలువలను పరిశీలించి రిజర్వాయర్ తూము నుండి నీరు లీకేజీ అవుతుందని ఎమ్మెల్యే కడియంశ్రీహరి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జిల్లా నాయకులు మేకల నరేందర్, లోనే రవీందర్, లోనే శ్రావణకుమార్, లక్ష్మారెడ్డి, గ్రామపార్టీ అధ్యకులు లోనే సోమాజి, బండివెంకన్న, అశోక్, అంజయ్య గొల్లురిపృథ్వీ పాల్గొన్నారు.

## బాలరాజుకు కాంగ్రెస్‌నాయకులచే ఘనసన్మానం

*బచ్చన్నపేట, డిసెంబరు21 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రంబాల్‌రాజు పద్మశాలి సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి శనివారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు హరీష్, జిల్లా సందీప్, కొండ హరికృష్ణ, ప్రకాష్, అఖిల్ మాల, తిరుపతి రెడ్డి, దాచేపల్లి అభి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖమంత్రి క్షమాపణలు చెప్పాలి

*రఘునాథపల్లి, డిసెంబరు21 ప్రభాతవార్త :*




జమిలి ఎన్నికలపేరుతో మరోసారి కుట్రలు లేపి భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ను అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు డిమాండ్ చేశారు శనివారం మండలకేంద్రంలో బస్టాండ్ వద్ద సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధంచేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, కడారి ఐల్లయ్య, శాగ సాంబరాజు, పోషబోయిన అంజయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్, గొడుగు రమేష్, బాషాకర్ల అక్షత్, రొయ్యల మహేష్, ఇటబోయిన కానుకరాజ్, హరీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పారాస్పోర్ట్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన అమరేశ్వర్

*బచ్చన్నపేట, డిసెంబరు21 ప్రభాతవార్త :*



సీఎంకప్-2024లో భాగంగా జనగామ మినీ స్టేడియంలో జిల్లా పారా స్పోర్ట్స్ నిర్వహించగా, బచ్చన్నపేట మండలకేంద్రంలోని కోడవటూరు గ్రామానికి చెందిన పి. అమరేశ్వర్ జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలోని పారాపోర్ట్స్ లో భాగంగా దివ్యాంగుల వీల్‌చైర్, క్రికెట్, దివ్యాంగుల వీల్‌చైర్ వాలీబాల్‌లో గోల్డ్ మెడల్ సాధించగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చేతులమీదుగా గోల్డ్ మెడల్ అందించి అభినందించారు. ఈసందర్భంగా కొడ్వటూరు గ్రామస్తులు, మండలాని కిచెందిన పలువురు నాయకులు అమరేశ్వర్‌కు అభినందనలు తెలియచేశారు.

# మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

*నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రిస్మస్ ఫెస్టివల్ వేడుకలలో భాగంగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఆర్డీవో ఉమారాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.రమేష్, స్థానిక తహసీల్దార్ రాజేష్, మార్కెట్ కమిటి చైర్మన్ పుల్లూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:**రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన మినీ క్రిస్మస్ వేడుకలు మండల కేంద్రంలో శనివారం జీసెస్‌గాస్పల్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆ సంఘం అధ్యక్షులు మత్తయ్య అధ్యక్షతన వహించగా స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహా మూర్తి ముఖ్య అతిథులుగా



పాల్గొని క్రిస్టియన్ సోదరులు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు కేక్ కట్ చేశారు. అనంతరం సంబంధిత చర్చి నిర్వాహకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రూబేన్, కోశాధికారి జీ.మహేందర్, అహరోన్, శ్రీనివాస్, సిమోన్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...:**మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మినీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణి చేశారు. క్రిస్మస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా మిని క్రిస్మస్ వేడుకలను వైద్యాధికారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, యూడీసీ రవీందర్, సీహెచ్‌ఎన్ మనోజ, సిహెచ్‌వీ సంధ్యారాణి, స్టాప్ నర్సు సబిత, ఎల్టీ స్వప్న, ఏఎన్‌ఎం ప్రభావతి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య, ఆశాలు సునిత తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో.....:**మండల కేంద్రంలోని సీబీసీ చర్చిలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌దకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. చర్చి ఫాస్టర్ ఆశీర్వాదం పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఈదునూరి సాయికృష్ణ కుసుమ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఇందిరమ్మ గృహాల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని నాచినపల్లి, పీజీతండా, మందపల్లి, స్వామిరావుపల్లి, గోపాలపురం, తిమ్మంపేట, మహ్మదాపురం, వెంకటాపురం గ్రామాల్లో సర్వేను శనివారం ఇందిరమ్మ ఇండ్ల గృహాల సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కంప్యూటర్‌లో పూర్తి స్థాయిలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆనంద్‌కుమార్, ఎస్‌కే.యాస్మిన్, శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, వైనాల రాజు, పులి రఘుపతి, వైనాల యాదగిరి, సతీష్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించండి

*నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



సంవత్సర సంబరాల్లో విగ్రహాల పునర్నిర్మాణం కాదు ఉద్యమకారులను గుర్తిం చాలని ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్‌గౌడ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేటి ప్రభుత్వము సంవత్సర సంబరాలు మరి వీరి విగ్రహాల ప్రతిష్టపన చేస్తున్నారు. సరే తెలంగాణ రావడానికి ప్రధాన కారకులైన ఉద్యమకారులను విస్మరించారని నేటి ప్రభుత్వం వారు పెట్టిన మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలము ప్రశంస పత్రము తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్రం రావడానికి ఉద్యమకారులే ముందు వరుసలో నిలబడి పార్టీలకతీతంగా కులాల మతాలకతీతంగా గ్రామ గ్రామాలకు తిరిగి అన్ని వర్గాలను సమీకరించి తెలంగాణ ఉద్యమం ఉదృతం చేయడానికి ఉద్యమకారులే కారణమని అలాంటి ఉద్యమకారులను నాటి నేటి ప్రభుత్వాలు స్మిరించడం తగదని ఉద్యమకారులు తెలంగాణ సాధన కొరకు అష్ట కష్టాలు ఎన్నో అవమానాలు పోలీస్ కేసులు లాఠీ చార్జీలు, రైల్వే కేసులు లాటి దెబ్బలు ఎన్నో ఎదుర్కొని తెలంగాణ రావడానికి కారులకు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మద్దికాయల రాంబాబు, ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మదర్స్‌ల్యాండ్ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యారు ్థలు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యను భోదించారు. డీఈవోగా టి.గణేష్, ఎంఈవోగా ఎం.సాయి, మనోజ్, సీఆర్‌పీగా డి.సిద్ధార్థ, కరస్పాండెంట్‌గా ఎం. సింధు, చైర్మన్‌గా కే.రిత్విక్‌చంద్ర, ప్రిన్సిపాల్‌గా ఎన్.లక్ష్మిశ్రావ్యలు అందరినీ ఆకర్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులందరూ వారి అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో బాధ్యత, గౌరవంతో కూడుకున్న వృత్తి అని తెలిపి ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయుల పట్ల చాలా గౌరవంతో, క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థులందరు పాల్గొని విజయవంతం చేశారు.

## గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

*నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఏబీఎస్‌ఎఫ్ స్వేరోస్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య శాఖ అధికారి సాంబశివరావుకు వినతిపత్రం అందించారు. అనంతరం ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్‌స్వేరోస్, జిల్లా అధ్యక్షుడు శినగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం వలన విద్యార్థులు అనారోగ్య సమస్య నుండి విముక్తి కలుగుతుందన్నారు. కావున ప్రతి గురుకుల పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా వైద్యశాఖ అధికారిని కోరారు.

## లింకుల పేరుతో యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు

*నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



రైతన్నలకు యూరియాను లింకుల పేరుతో విక్రయిస్తే ఆ షాపు యజమానులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బి.రజిత పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఫర్టిలైజర్స్ షాపులను ఆమె ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా రికార్డులను పరిశీలించడంతో పాటు ఈ పాస్ మిషన్ ద్వారా స్టాకు బోర్డులను తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బంది కలిగించే ఎలాంటి షాజు యజమానుకైనా చట్టరిత్యా చర్యలు తప్పవన్నారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి యూరియా బస్తాకు తప్పనిసరిగా రషీదు ఇవ్వాలని కృత్తిమ కొరత చూపిస్తూ అన్నదాతలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవన్నారు. వీరి వెంట ఏఈవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనానికి పూర్వవిద్యార్థుల చేయూత

*నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (కో ఎడ్యుకేషన్)లో మధ్యాహ్న భోజన కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు డా.పుల్లూరు శ్రీనివాస్‌గౌడ్, మిత్రులు కలిసి దాదాపు 57వేల విలువ చేసే సరుకుల వితరణ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొని విద్యార్థులకు పౌష్టికాహారం యొక్క ఆవశ్యకత, ప్రభుత్వ కళాశాలల్లో లభించే గుణాత్మక విద్య గురించి వివరించారు.

## పాపయ్యపేటలో పోలీస్ కళాజాత ప్రదర్శన

*చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



మండల ంలోని పాపయ్యపేట గ్రామంలో జాగృతి పోలీస్‌కళాజాత ప్రదర్శన చేపట్టారు. వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు యువకులు గంజాయి డ్రగ్స్, గుట్కా, మత్తు పదర్థాల భారిన పడవద్దని, గంజాయి అమ్మిన సేవంచిన 8712584473 మొబైల్ నెంబర్‌కు సమాచారమందించాలని వారు వివరించారు. అలాగే చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, డాయల్ 100, సీసీటీవీ కెమెరాలు, ముసలి తల్లిదండ్రులను మంచిగ చూసుకోవాలని అలాగే మూడ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వారా ప్రదర్శన చేస్తూ 1930 సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రాజేష్‌రెడ్డి, ఏఎస్‌ఐ లక్ష్మణమూర్తి, కానిస్టేబుల్ ఆఫీసర్స్ కళాబృందం ఇంచార్జి డబ్ల్యూఏఎస్‌ఐ నాగమణి, సభ్యులు హెచ్‌సీఎస్ విలయమ్ వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీ పూల్‌సింగ్, హెచ్‌జీఎస్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నిండు సభలో ఒక దళిత స్పీకర్‌పై దాడి చేయడం అమానుషం

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్**

*నెక్కొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



నిండు సభలో ఒక దళిత స్పీకర్‌పై మాజీ మంత్రి హరీష్‌రావు దాడి చేయడం అమానుషమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో ఒక ప్రకటణ ద్వారా మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ పది సంవత్సరాల పాలనలో జరిగిన అవకతవకలను, అవినీతిని ప్రశ్నిస్తున్న నాయకులకు సమాదానం చెప్పలేక ఒక దళిత స్పీకర్‌పైన దాడిచేసిన హరీష్‌రావు తన అహంకార వైఖరికి నిదర్శనమన్నారు. ఆనాడు పెట్రోల్ పోసుకొని 1200 మంది ప్రాణాలను బలిగొన్న హరీష్‌రావు మీ గుండాయిజాన్ని అసెంబ్లీలో చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ప్రజా ప్రభుత్వంలో భూ-బాగోతాలు మీ అవినీతి ఎక్కడ బయట పెడుతుందో అని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు స్పీకర్‌పై దాడికి దిగిన మీరు వెంటనే స్పీకర్‌కి క్షమాపణ చెప్పాలన్నారు.

# విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*భూపాలపల్లి రూరల్(గణపురం), ప్రభాతవార్త*

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఘనపురం మండలం చెల్పూరు కేటిపిపి లోని డి.ఏ.వి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంబించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులును పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు శాస్త్రజ్ఞానాన్ని ప్రజలకు చేరవేసే ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేటిపిపి సి.ఈ శ్రీప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఊషు పోటీలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి*

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ 2024 పురస్కరించుకుని ఉషు జిల్లా స్థాయి పోటీలను శుక్రవారం బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం లో నిర్వహించారు. ఈ పోటీలలో అమెచ్యూర్ ఉషు అసోసియేషన్ ఆఫ్ భూపాలపల్లి విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషు జిల్లా అధ్యక్షులు జలిగాం రాజు, ఉషు జిల్లా జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్, టీమ్ మేనేజర్ పరమేశ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆవిర్బావ ఏర్పాట్ల పరిశీలన

*కోల్ బెల్ట్, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



భూపాల పల్లి ఏరియాలోని అంబేద్కర్ క్రీడా మైదానం లో సింగరేణి ఆవిర్భావ ఏర్పాట్లను జీఎం రాజేశ్వర్ రెడ్డి శనివారం పరిశీలించారు. వేడుకలు వీక్షించేందుకు వచ్చే ఉద్యోగులు వారి కుటుంబీకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఓటు జీఎం కవీంద్ర, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ రెడ్డి, డీజీఎం సివిల్ రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతీ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ, డి వై ఎస్ ఈ బాలరాజు గారు పాల్గొన్నారు

## అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎమ్మెల్యే ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:*



పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి గొర్లవీడు కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు.. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే గ్రామ అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తానని కాంగ్రెస్ నాయకులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నలిమేల సదయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నంగావత్ భాస్కర్ నాయక్ , గొర్లవీడు గ్రామ అధికార ప్రతినిధి చాట్లపల్లి రవి, బూత్ కమిటీ కన్వీనర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ధర్నా

*భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు ధర్నా రాస్తారోకో చేపట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్, ఏఎన్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ సునీత, ఉపాధ్యక్షురాలు బోట్ల దిన మాట్లాడుతూ కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని 48 గంటల నిరసనలు భాగంగా ధర్నా చేపట్టారు . ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్ట్ సమస్యలను పరిష్కరించాలని కోరారు . సదాలక్ష్మి , యాదలక్ష్మి, సంధ్యారాణి , రజిత ,సాధన, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి రూరల్(గణపురం) డిసెంబర్ 21 ప్రభాతవార్త మండల



కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల గణిత అధ్యాపకులు రాంబాబు, రమేష్, సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజన్ గణితంలో ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రపంచానికి అందించిన ప్రతిభ గల వ్యక్తని కొనియాడారు. అతి చిన్న వయసులో ఫిరో ఆఫ్ ది రాయల్ సొసైటీ, ఫెలో ఆఫ్ ది ట్రినిటీ బిరుదులను పొందాడన్నారు. విద్యార్థులు గణితంలో మంచి నైపుణ్యం సాధించేలా కృషి చేయాలని సూచించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు గణిత ఆకృతులలో వేసిన రంగవల్లులు అలరించారు. అనంతరం విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, శ్రీనివాస్, దేవేందర్, సత్యనారాయణ, ముస్తాఖ్, హేమలత, పీడి సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి

**ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్**

*భూపాలపల్లి రూరల్(గణపురం) డిసెంబర్ 21 ప్రభాతవార్త*

విద్యార్థుల పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని గణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ అన్నారు. శనివారం పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వివిధ రకాల వంటలు తయారు చేసుకొని పాఠశాలకు రావడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామిగౌడ్ మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల పిల్లలకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు ఉండవని అన్నారు. పాఠశాల చైర్మన్ దూడపాక రజిత, కె కుమారస్వామి, శ్రీధర్ చంద్రమోళి స్వర్ణలత జితేందర్ సుస్మిత విద్యార్థుల తల్లిదండ్రులు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




జయశంకర్ వార్త



## ఉచ్చుకు తగిలి వ్యక్తి మృతి

*నప్రభాతవార్త,చిట్యాల, డిసెంబర్ 21*



మండలంలోని పెంచడానికి గ్రామ శివారులో జంతువులకు అమర్చిన విద్యుత్తు తీగ తగిలి లోకిని గణేష్ (24) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. టేకుమట్ల మండలం బూర్న పల్లి గ్రామానికి చెందిన గణేష్ అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం వెళ్లాడని చెప్పారు. వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు మృతదేహాన్ని గుర్తించి వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినట్లు చెప్పారు. వాట్సప్ గ్రూపుల ద్వారా వచ్చిన ఫోటోను చూసి మృతుడి భార్య అపర్ణ తన భర్త లాగే ఉన్నాడని వెళ్లి గుర్తించినట్లు చెప్పారు. సంఘటన స్థలంలో గణేష్ మృతదేహంతో పాటు , అడవి పంది మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మృతుడి భార్య అపర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ మల్లేష్, శ్రావణ్ కుమార్ లు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## పిఎసిఎస్‌లో గోల్ మాల్

**ఒకరి పేరు మీద మరొకరికి క్రాప్ లోన్**

**రుణమాఫీ కాక లబోదిబోమంటున్న బాధితులు**

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రైతు**

*ప్రభాతవార్త, రేగొండ,*



రేగొండ ప్రాథమిక సహకార సంఘం లో గోల్ మాల్ జరిగింది. అధికారులు ఒకరి పేరు మీద మరొకరికి క్రాప్ లోన్ ఇప్పించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని రాయపల్లి గ్రామానికి చెందిన దాట్ల భద్రయ్య పరకాల ఎస్బిఐ బ్యాంకులో వ్యవసాయ రుణం తీసుకున్నాడు. కాగా ఏడాది రుణమాఫీలో తన అప్పు మాఫీ అవుతుందని అనుకున్నాడు. కానీ బ్యాంకుకు వెళ్లి చూడగా భద్రయ్య పేరు మీద రెండు లక్షల 60 వేల రూపాయలు అప్పు తీసుకున్నట్లు ఉండడంతో బాధితుడు లబోదిబోమని నేను అంత అప్పు తీసుకోలేదని బ్యాంక్ అధికారులను నిలదీశాడు. వివరాలు పరిశీలించిన బ్యాంక్ అధికారులు రేగొండ పిఎసిఎస్ లో అప్పు తీసుకున్నట్లు ఉందని చెప్పినట్లు బాధితుడు భద్రయ్య తెలిపాడు. గత మూడు నెలల క్రితం పిఎసిఎస్ ను, రేగొండ వ్యవసాయ అధికారులను కలిసి విషయం చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని బాధితుడు భద్రయ్య రోదిస్తూ తెలిపాడు. శనివారం భద్రయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి పిఎసిఎస్ కార్యదర్శి జగన్ ను నిలదీశారు. మా పేరుపై నువ్వు ఇంకెవరికో అప్పు ఇప్పించావని, మా అప్పు మొత్తం నువ్వే కట్టాలని, రుణమాఫీ చేపించాలని కార్యదర్శి జగన్ పై మండిపడ్డారు. అనంతరం కార్యదర్శి జగన్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పిఎసిఎస్ కార్యదర్శి జగన్ ను వివరణ కోరగా ఆన్లైన్ తప్పిదాల వలన రాయపల్లి రైతు దాట్ల భద్రయ్య కు బదులుగా, పెద్దంపల్లి గ్రామానికి చెందిన దాట్ల భద్రయ్య కు లోన్ మంజూరు అయినట్లు చూపిస్తుందని అన్నారు. బాధిత రైతు వద్ద నుండి ఫిర్యాదు తీసుకొని ఉన్నతాధికారులకు పంపించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

## ఎల్ఐసి భీమా గ్రామంగా ధర్మారావుపేట

*భూపాలపల్లిరూరల్(గణపురం) డిసెంబర్ 21 ప్రభాతవార్త*

గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామం ఎల్ఐసి భీమాగ్రామంగా ఎన్నిక అయింది. గణపురం మండల కేంద్రానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ అంకం బాలకృష్ణ, డివో రామదీపక్ ఆధ్వర్యంలో భీమా గ్రామంగా ఎన్నికైన సందర్భంగా రూ.75 వేల చెక్కును ములుగు బ్రాంచ్ మేనేజర్ యాదగిరి బాబు ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో భాస్కర్ సూచన మేరకు ధర్మారావుపేట పంచాయతీ కార్యదర్శి షఫీ కి గ్రామ అభివృద్ధి కోసం చెక్కును అందజేసినట్లు తెలిపారు. భీమా గ్రామం కోసం సహకరించిన మాజీ సర్పంచ్ విజేందర్, ఎంఈఓ ఊరుకొండ ఉప్పలయ్య,ఉపాధ్యాయులు తిప్పలు కృష్ణమూర్తి శామంతుల వీరయ్య కు గ్రామ ప్రజలు సహకరించినట్లు తెలిపారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను భర్తరఫ్ చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్21,(ప్రభాతవార్త): రాజ్యాంగ రచయిత, అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని కిసాన్ పరివార్ సిఈవో డాక్టర్ వివేక్ అన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సామాజిక, దళిత, గిరిజన, ప్రజా విద్యార్థి సంఘం, కిసాన్ పరివార్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు శివవర్మనాయక్ అధ్యక్షతన భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్‌తో కలిసి డాక్టర్ వివేక్ మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమిత్‌షా అహంకారాన్ని రుజువు చేసిందన్నారు.



ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై చేసినవి కావని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షల మందిపై చేసినవన్నారు. భారత రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుండి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. భారత ప్రజలపై అనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతం గా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మంగలపల్లి కన్న, ఫరీద్, భీమానాయక్, సామేల్, మనోజ్, విష్ణునాయక్, బిచ్చునాయక్, శ్రీను, వెంకటేష్, జవహర్‌లాల్‌నాయక్, వెంకన్న, గణేష్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

మహబూబాబాద్,డిసెంబర్21,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో స్థానిక నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక వరకు జరుగుతున్న రోడ్డు పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ డిఈని పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పనులు జరిగే సమయంలో వాహనాలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ డిఈ ఉపేందర్‌లు ఉన్నారు.

## ఏకశిలా ఏంజెల్స్ పాఠశాలలో గణిత దినోత్సవం

మహబూబాబాద్,డిసెంబర్21,(ప్రభాతవార్త):



శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఏకశిలా ఏంజెల్స్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతగాంచిన గొప్ప గణితశాస్త్ర మేధావులలో రామానుజన్ ఒకరని వారు కనుగొన్న సూత్రాలు చాలా అపూర్వమైనవని సంఖ్యాశాస్త్రంలో ఎనలేని కృషిచేసి 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతగాంచిన గొప్ప మేధావులలో రామానుజన్ ఒకరుగా నిలిచారన్నారు. అనంతరం విద్యార్ధిని విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి, ఇంచార్జ్‌లు మయూరి, ఐస్లిన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్21,(ప్రభాతవార్త): మండలంలోని మాధవపురం పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి గణిత నమూనాలతో కూడిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల పట్ల విద్యార్థులు గణితం పట్ల భయాన్ని వీడి గణితంపై పట్టు సాధిస్తారన్నారు. గణిత ఉపాధ్యాయుడు చొల్లేటి పరమాత్మచారి, ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రమాదేవి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.



## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

మరిపెడ,డిసెంబర్21,(ప్రభాతవార్త):



నల్లగొండ జిల్లాలో జరిగే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక సదస్సులను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి పిలుపు నిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని సీతరాంపురం, గుండపూడి, మరిపెడ పాఠశాలలో సంబందిత వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ సభ వేదిక కానుందన్నారు. ఈ మహాసభలకు ఈ ప్రాంతం నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగనాయక్, ప్రభాకర్, రామచంద్రు, అనంతరావు, మురళీకృష్ణ, నెహ్రూ, దేవులా, మంగు, లాల్‌చంద్, వెంకటేశ్వర్లు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## పొగమంచుతో లారీ డిసిఎం ఢీ

మరిపెడ,డిసెంబర్21,(ప్రభాతవార్త):



పొగమంచు కారణంగా మరిపెడ మండలంలోని కుద్యతండ సమీపంలో శనివారం తెల్లవారుజామున జాతీయ రహదారి 563పై భారీగా ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఆగిఉన్న లారిని పొగమంచులో కనపడక వెనుక నుండి డిసిఎం ఢీకొట్టడంతో డ్రైవర్ తెనాలి రామకృష్ణ రెండు కాళ్లు ఫ్రాక్చర్ అయ్యాయి. 108వాహనంలో వారిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి మరిపెడ పోలీసులు చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి రూట్‌ను పునరుద్ధరించారు.

## బయ్యారం మండలానికి చెందిన కల్పనాదేవికి డాక్టరేట్

బయ్యారం,డిసెంబర్21,(ప్రభాతవార్త):



కాకతీ య విశ్వవిద్యాలయంలో ఫార్మసి విభాగంలో పరిశోధక విద్యార్థిని గంగావత్ కల్పనా దేవికి విశ్వవిద్యాలయాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించినట్లు శనివారం వారు తెలిపారు. డాక్టర్ కల్పనాదేవి డెవలప్ మెంట్ ఆఫ్ న్యూ ఆక్సిజన్ అండ్ నైట్రోజన్ కంటయినింగ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ యాంటి ఇనమేటరి యాక్టివిటి అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు ఎ.సారంగపాణి పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారు. మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన డాక్టర్ జి.కల్పనాదేవిని తల్లిదండ్రులు గంగావత్ కాంతి, నాగ్యానాయక్‌లు కష్టపడి స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు చదివించినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన కల్పనాదేవికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ తదితరులు అభినందనలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల మేరకే కొనుగోలు జరుగుతుంది

-ఏడిఏ శ్రీనివాస్

బయ్యారం,డిసెంబర్21,(ప్రభాతవార్త):



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు నిర్వహించడం జరుగుతుందని మహబూబాబాద్ వ్యవసాయ డివిజనల్ అధికారి, బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు బోనస్ పడట్లేదని ఆధైర్య పడొద్దని తప్పకుండా పడుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని కొత్తపేట, గంధంపల్లి, రామచంద్రాపురం, ఉప్పలపాడు పంచాయతీ పరిధిలో మదీనా, కర్షక, శ్రీరామ ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ స ందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోక్యతండా, బాల్యాతండాలో జీరో టిల్లేజ్ మొక్కజొన్న నాటే విధానాన్ని పరిశీలించారు. ఈ పద్దతి ద్వారా రైతులకు పెట్టుబడి తగ్గి అధిక దిగుబడి వస్తుందన్నారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి రాంజీనాయక్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు ఉన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులను అవలంభించాలి

గార్ల, డిసెంబర్21 (ప్రభాతవార్త):



నల్లతామర పురుగుల భారి నుండి మిర్చిపంటలను కాపాడుకోవడానికి మేలైన యాజమాన్య పద్ధతులను రైతులు అవలంబించాలని ఏడిఏ అజ్మీర శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి ముల్కనూరు గ్రామంలో శనివారం మిర్చిపంటలను మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, విస్తరణ అధికారి మేఘన, లతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలుచేశారు. ఈసందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేస్తు మిర్చి పూతకాతను కాపాడుకోవడానికి జిగురు పూసిన పసుపు, తెలుపు, నీలిరంగు అట్టలను ఎకరానికి 20చొప్పున అమర్చుకోవాలని సూచించారు. తామర పురుగు ఉధృతికి ఫ్లూమెటమిడే 0.8మి.లీ లీటరు నీటికి 5మి.లీ వేపనూనే తో కలిపి గాని లేదా బ్రూఫ్లానిలిడేతో గాని స్ప్రే చేయాలని సూచించారు. పోటాష్ 18కె.జీలు, యూరియా 25కే.జీలతో లకిపి వేయడంతో మొక్కలలో రోగనిరోధకశక్తి పెరుగుతుందని తెలిపారు. పూతకాత నిలవడానికి సూక్ష్మపోషకాలు పిచకారి చేయాలని, మల్టీకే గాని పాలిఫీడ్ గాని ఆగ్రోమిన్ మాక్స్‌ను పిచకారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, విస్తరణ అధికారిని మేఘన, రైతులు, తదితరులున్నారు.

# ఘనంగా గణిత దినోత్సవం

నెల్లికుదురు,డిసెంబర్21, ప్రభాతవార్త

సివి రామన్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని నైనాల ఎంపియుపిఎస్ పాఠశాలలో ఎచ్ఎం ఏవి సంజీవరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా గణిత దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...గణిత గుర్తులతో కూడిన నమూనాలను పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఎం రాజు తయారుచేసి విద్యార్థుల ముందు ప్రదర్శించడంతో విద్యార్థులు ఆసక్తిగా పరిశీలిస్తూ,గణిత గుర్తులను పాఠ్యాంశాలతో అన్వయించుకున్నారు.అనంతరం క్విజ్,పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు ఉపాధ్యాయులు రాజు స్వంత ఖర్చులతో అందచేసిన బహుమతులు అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య,రాంబాబు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడురు :** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం మండలంలోని జయ్యారం పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయురాలు ఉషశ్రీ అధ్యక్షతన పాఠశాల సీనియర్ ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు టి.తేజోన్నతరెడ్డి, టి.రామకృష్ణల ఆధ్వర్యంలో పోషకాహారం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు గణిత చిహ్నాలు,చిత్ర పటాలు,టిఎల్ఎంలతో గణిత మేళ నిర్వహించారు. గణితంపై రంగోలి పోటీలు,గణితంపై క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాస్, ఉపేందర్, ఫిరోజ్ఖాన్, పృద్విరాజ్, రమాదేవి ,కె.శ్రీనివాస్, మంజుల,ఎ స్వామినాథ్బాబు, కృష్ణ,సునిత, మనోజ్ఞ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి :** మండల కేంద్రంలోని ప్రవేట్ పాఠశాలలో సివి రామన్ జయంతిని పురస్కరించుకుని శనివారం గణిత దినోత్సవంను నిర్వహించి,గణితంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాన్డెంట్ చిన్నాల కట్టయ్య, ఉపాధ్యాయులు శిరీష, సైనజ్, అప్సర, నవ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అక్రమంగా బైండోవర్ చేశారంటూ

### ట్రాక్టర్ల యాజమాన్యం నిరసన

చిన్నగూడూరు,డిసెంబర్21,ప్రభాతవార్త



మండలకేంద్రంలో అధికారులు తమపై అక్రమంగా బైండోవర్ కేసులు నమోదు చేశారంటూ శనివారం ట్రాక్టర్ యాజమానులు తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఎలాంటి అక్రమ ఇసుక రవాణా చేయకున్నా కావాలనే మాపై అక్రమ బైండోవర్ కేసులు నమోదు చేశారని వారు పోలీసులతో వాగ్వివాదం చేశారు. ఇటీవల మండలకేంద్రంలోని ఆకేరువాగు నుండి అక్రమంగా ఇసుక తరలించకుండా మండల రెవెన్యూ అధికారులు ట్రెంచ్ కొట్టించడం జరిగిన తర్వాత కూడా కొంతమంది అక్రమ ఇసుక రవాణాదారులు రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండడంతో మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పోలీసు వారు, రెవెన్యూ వారు, అక్రమ ఇసుక దారుల మధ్య సయోద్య కుదురకపోవడంతోనే నిరసన వ్యక్తం చేస్తున్నట్లు మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**-తహశీల్దారు వివరణ:**

తహశీల్దారును వివరణ కోరగా పోలీస్ వారు బైండోవర్ కాపిని తీసుకొని మండల ఆఫీస్కు వచ్చిన మాట వాస్తవమేనని బైండోవర్ అయిన వ్యక్తులు సంతకాలు చేయకుండా మాకు టైం కావాలంటూ పోలీసులతో వాగ్వివాదం చేసి వెళ్లిపోయారని తెలిపారు.

**-ఎస్సై ఝాన్సీ వివరణ:**

స్థానిక తహశీల్దారు బైండోవర్ కాపిని మాకు పంపించారని అందులో ఉన్న ట్రాక్టర్ యజమానులను బైండోవర్లో భాగంగా తహశీల్దారు కార్యాలయానికి తీసుకెళ్లడం జరిగిందని ఎస్సై తెలిపారు.


## కేంద్రహోంమంత్రి రాజీనామ చేయాలి

చిన్నగూడూరు,డిసెంబర్21,ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా వెంటనే క్షమాపణ చెప్పాలని చిన్నగూడూరు మండల కాంగ్రెస్ ఎస్సిసెల్ ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జినక శేఖర్లు డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్పై పార్లమెంట్లో అవమానించేలా మాట్లాడడం సరైంది కాదన్నారు. అమిత్షా వ్యాఖ్యలు బిజెపి అహంకారపూరిత దోరణికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తెం రమేష్,శోభారాణి,శ్రీనివాస్,అనిల్,శ్రీను,కంచనపల్లి రమేష్,భర్తపురం యాకన్న,వెంకటియా తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడికి ముస్లీం సహోదరులు



నర్సింహులపేట,డిసెంబర్ 21, ప్రభాతవార్త

పేర్లు వేరైనా దేవుడు ఒక్కడే అనే పదానికి నిలువెత్తు నిదర్శనం నేడు అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో ముస్లీం సహోదరులు హాజరై అయ్యప్ప భక్తుల మద్యలో అయ్యప్పస్వామి అశీస్సులకోసం కలిసివచ్చి ఇరుముడులు కట్టుకున్న స్వాములను శబరికి సాగనప్పడం.శనివారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో 41రోజులు దీక్ష పూర్తిచేసుకున్న అయ్యప్పస్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు.శనివారం గురుస్వాములు దేవెంద్రశర్మ ,మొగులగాని యాదగిరి ఆధ్వర్యంలో వేధమంత్రోఛ్చాయల మద్య ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం భక్తులు ఇరుముడిని కట్టుకుని శబరిమలైకి బయలుదేరి వెళ్ళారు.

## దేశంలో పార్లమెంటరీ పాసిజం కొనసాగుతుంది

### -సిపిఐఎంఎల్ న్యూడెమక్రసి కేంద్రకార్యదర్శి సాదినేని

గార్ల, డిసెంబర్21 ప్రభాతవార్త:



కేంద్రంలోని బిజెపి నరేంద్రమోడి పాలనలో పార్లమెంటరీ ఫాసిజం అమలవుతుందని లౌకిక ప్రజాస్వామిక శక్తులపై దాఢులు తీవ్రతరమయ్యాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి కేంద్ర ప్రధానకార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. అఖిల భారత రైతకూలిసంఘం రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో బాగంగా గుజ్జు దేవేందర్ అద్యక్షతన స్థానిక వర్తక సంఘ భవన్లో రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతులలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో హిందూత్వ రాజ్యంస్థాపన కోసం మోది ప్రయత్నిస్తున్నట్లు, లౌకిక ప్రజాస్వామిక మేదావులను, హక్కుల కార్యకర్తలను దుర్మార్గంగా హత్యకు పాల్పడినారని ఆరోపించారు. మావోయిస్టులు, వామపక్ష తీవ్రవాదులులేని భారతదేశాన్ని నిర్మిస్తామని హోంమంత్రి అమిత్షా ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఆపరేషన్ కగార్ పేర ఆదివాసీ గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్లలో హతమార్చుతున్నారని అన్నారు. గిరిజన దళిత వర్గాలపై దాఢులకు పాల్పడుతు దేశ సంపదను కొల్లగొట్టి బడా పెట్టుబడి దారులు గౌతమ్, అదానీ లాంటి, విదేశీ సామ్రాజ్యవాదులకు కట్టబెట్టే ప్రయత్నంలో మోది ప్రభుత్వం తలమునకలై ఉందని ఆరోపించారు. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను అమిత్షా అవమానకరమైన వాక్యలు చేయడం సమంజసంకాదన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి హిందుత్వ ఫాసిస్టు చర్యలను ఎదుర్కోవటమే వాపపక్షా, లౌకికశక్తుల ప్రధాన కర్తవ్యమన్నారు. ఈకార్యక్రమంలో న్యూడెమక్రసి రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కె. గోవర్ధన్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ, ఏఐకెఎంఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి, రాష్ట్రప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర ఉపాద్యక్షులు జడ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మోకాళ్ళ మురళి కృష్ణ, గుజ్జు దేవేందర్, ఆర్ బాలరాజు, బూర్క వెంకటయ్య, యాదగిరి, యుగేందర్, బొమ్మెడ సాంబయ్య, కళ్లెపు ఆడివయ్య, బి.నర్సింగ్, కలకొండ సురేష్, పివైఎల్, పిడిఎస్యు రాష్ట్రఅద్యక్షులు మోకాళ్ళ రమేష్, బోనగిరి మధు, తదితరులున్నారు.

## ఇంటర్ యూనివర్శిటీ పురుషుల స్విమ్మింగ్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :

డిసెంబర్ 21నుంచి 23వ తేది మధ్య, తమిళనాడు, కట్టకులతూర్, ఎస్.ఆర్.ఎం. ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్సు టెక్నాలజీ లో జరుగే అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్" స్విమ్మింగ్ (పురుషుల-మహిళ) టీంను ఎంపిక చేసినట్టు, కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## కేసులకు బయపడేది లేదు : మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట,డిసెంబర్ 21, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలపై బలవంతపు కేసులను పెడ్తుందని ఐనా ఏలాంటి కేసులకు బయపడేది లేదని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.శనివారం మండంలోని బొజ్జన్నపేట గ్రామంలో మాజీ ఎంపిటీసి విస్సంపల్లి అనీల్ను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం మండలంలోని పెద్దనాగారం స్జేజీ గ్రామపంచాయతీ జగ్యాతండాకు చెందిన భూక్య బిచ్చు అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఆయన మృతుని ఇంటికి వెళ్ళి మృతదేహానికి పూలమాలలు వేసి,నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు మైదం దేవేందర్,మాజీ సర్పంచ్ పీర్నాకి రజితవెంకన్న, గ్రామశాఖ అద్యక్షులు వెంకన్న,ఎండి గౌస్,సారయ్య, యాకయ్య,రమేష్,సత్యనారాయణ,వెంగళరావు,మధు,అర్ రమేష్,పెద్దనాగారం గ్రామపార్టీ అద్యక్షులు రవీందర్రెడ్డి,జైపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లక్షలు ఖర్చు పెట్టాను,కోతులు పట్టించాను

## పూర్తిస్థాయిలో కోతుల బెడద నివారణకు కృషి
## పట్టణవాసులు కూడా అప్రమత్తంగా ఉండాలి
## కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మాలునాయక్

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



గూడూరు పట్టణంలో విపరీతంగా మారిన కోతుల బెడద నివారణకు ఒక ప్రజాసేవకుడిగా తన వంతు కృషి చేసానని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తానని కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు కొమ్మాలు అన్నారు. నెల రోజుల పరిశ్రమతో వందల సంఖ్యలో కోతులను పట్టించి దట్టమైన అటవీ ప్రాంతానికి వాటిని సురక్షితంగా తరలించి దాదాపుగా తన లక్ష్యాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సదరు వివరాలను వెల్లడించారు. గతంలో తాను వార్డు సభ్యుడిగా ఉన్న రోజుల్లో ప్రజా సమస్యలపైనే దృష్టి సారించి పని చేసానని, బస్టాండ్ ప్రాంగణ అభివృద్ధికి కృషి చేసానని, అవసరమున్న చోట తనకున్న అవకాశం మేరకు సిసి రోడ్లు, సైడ్ డ్రెయిన్స్ నిర్మించానని తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల నేపథ్యంలో పట్టణంలో తిరుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు కోతుల బెడద గురించి చెప్పారని, ఆ భాధ నుండి తమకు విముక్తి కలిగించాలని కోరడంతో చెన్నై నుండి కోతులు పట్టే వారిని రప్పించి ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇప్పటి వరకు పట్టణం మొత్తంలో 1862 కోతులు పట్టించి సుదూర ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో వదలి రావడం జరిగిందన్నారు. దీనికొరకు ఇప్పటి వరకు దాదాపు రూ.8 లక్షలు తన స్వంత డబ్బు ఖర్చు చేసినట్లు తెలిపారు. నిర్వహణ ఖర్చులతో కలిపి ఒక్కొక్క కోతికి సుమారుగా రూ.600 వరకు ఖర్చయిందన్నారు. అయితే చుట్టు పక్కల గ్రామాల్లో కూడా కోతుల బెడద ఉన్నందున ఆయా ప్రాంతాల నుండి వాటిని తెచ్చి గూడూరులో వదలకుండా పట్టణవాసులు కొంచెం అప్రమత్తంగా ఉండాలని కొమ్మాలు కోరారు. పట్టణంలో ఉన్న చివరి కోతి వరకు కూడా పట్టించి అడవిలో వదిలే విధంగా దీనిని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తానని, ఇందుకొరకు ఇద్దరు వ్యక్తులను అదే పనిలో ఉంచుతానని అన్నారు. గతంలో లాగా ప్రతి ఒక్కరు తమ ఇంటి పెరట్లో కూరగాయల మొక్కలు స్వేచ్ఛగా పెట్టుకొని పెంచుకునే పరిస్థితి తేవడమే లక్ష్యంగా తాను కోతుల బెడద నివారణపై దృష్టి సారిస్తున్నానని, పట్టణవాసులు తనకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఎన్‌హెచ్ నిర్మాణం తర్వాత ప్రధాన రోడ్డుపై అలంకారప్రాయంగా ఉన్న సెంటర్‌లైటింగ్ సిస్టంను ఇటీవలే రూ.1.50 లక్షలు తన స్వంత డబ్బు వెచ్చించి ఉపయోగంలోకి తేవడం జరిగిందన్నారు. పట్టణ ప్రజల కోరిక మేరకే తాను ఖర్చుకు ఏమాత్రం వెరవకుండా ఇలాంటి పనులు స్వచ్ఛందంగా చేపడుతున్నానని కొమ్మాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు కూడా ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డిలతో పాటు యాకయ్య, స్వామి, శ్రీనివాస్, గంగయ్య, కుమార్, హుసేన్, శ్రీను, సురేందర్, నాగయ్య పాల్గొన్నారు.

## కాకతీ కదనభేరికి తరలిరావాలి

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా పరిణమించిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈనెల 22న టిఎస్‌సిపిఎస్‌ఇయు ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న కాకతీ కదనభేరి కార్యక్రమానికి సిపిఎస్ భాధిత ఉద్యోగులందరు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం గూడూరు బాలుర ఉన్నతపాఠశాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పర్యటించిన సంఘ నాయకులు కాకతీ కదనభేరి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కదనభేరి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్‌ఇయు నాయకులు గజ్జి మల్లేష్, రవిచంద్ర, మండల వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, గోపినాథ్, చంద, మనోహర్‌లతో పాటు మండల పరిషత్, అటవీ, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లెక్కల ముగ్గులతో పాఠశాలల ప్రాంగణాలు

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలో శనివారం దాదాపు ఏ పాఠశాల ప్రాంగణం చూసినా లెక్కల ముగ్గులతో చక్కగా దర్శనమిచ్చాయి. బాలబాలికలు అన్న తేడా లేకుండా విద్యార్థులు గణితం పట్ల తమకు ఉన్న మక్కువను ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస్‌రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఒక రోజు ముందే పాఠశాలల్లో ఈ వేడుకకు తెరలేపారు. వాస్తవంగా ఆయన జయంతి ఆదివారం సెలవు దినంనాడు కావడంతో శనివారం ఈ కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహించారు. ఈమేరకు గూడూరు మండల కేంద్రంలోని అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల్లో కూడా శ్రీనివాస్‌రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రోత్సహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లోకోమోటివ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేయాలి

*కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రికల్ లోకోమోటివ్ పిరియాడిక్ ఓవరిలింగ్ వర్క్‌షాపు ఏర్పాటుకు స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని బిఆర్‌ఎస్ యూత్ మండల నాయకుడు సుమన్ విజ్ఞప్తి చేసారు. దీని ఏర్పాటు వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా చాలా మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. వర్క్‌షాప్ ఏర్పాటైతే 5వేల మందికి ప్రత్యక్షంగా మరో 5వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో పాటు ఈ జిల్లా నుండి వివిధ హోదాల్లో రైల్వేశాఖలో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు కూడా వర్క్‌షాప్ ఏర్పాటుకు తమవంతు కృషి చేయాలన్నారు. ఈ ప్రాంతంలో వర్క్‌షాప్ లేకపోవడం వల్ల తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల్లోని వర్క్‌షాప్‌లకు వెళ్లాల్సి వస్తున్నదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్ రైల్వే జోన్‌లోని మహబూబాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## కేసముద్రం హైస్కూల్‌లో గణిత దినోత్సవం

*కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



జాతీయ గణిత దినోత్సవాన్ని కేసముద్రం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు గణిత రంగోలి, గణిత ప్రతిభా పాటవ పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంతో పాటు గణిత ఉపాధ్యాయులు మదు, యాదగిరి, మదన్‌మోహన్, సదయ్య, శ్రీనివాస్, సురేస్, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, కుమారస్వామి, విజయ్‌చందర్, శ్రీనివాసులు, సత్యనారాయణ, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



పట్టణంలోని జాతీయ రహదారిపై గొల్లగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు నిర్ణయించిన క్రమంలో నెలరోజుల క్రింద అందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టారు. గద్దెను నిర్మించి విగ్రహాన్ని తెచ్చి పెట్టారు. కాగా దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఈనెల 23న పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు నిర్వాహకులు నిర్ణయించారు. రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్, ఎమ్మెల్యేలు మురళీనాయక్, బీర్ల అయిలయ్యలతో పాటు పలువురు ప్రముఖులను ఈ వేడుకకు నిర్వాహకుల చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఆహ్వానించినట్లు తెలిసింది.

## మృతుల కుటుంబాలకు సాయం

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



గూడూరు శివారు వడ్డెర కాలనీకి చెందిన గిరిశెట్టి నర్సయ్య, వల్లెపు భీమరాజులు ఇటీవల వేరువేరు కారణాల నేపథ్యంలో మృతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల వారికి బియ్యం సాయంగా అందజేసారు. ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, పెసరి శివ, యాదగిరి, శివకృష్ణ, మల్లేష్, చందులాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారికేళ పడిపూజ మహోత్సవం

*కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



విలేజి కేసముద్రంలో అక్కడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివా రం అయ్యప్ప నారికేళ పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప దేవాలయ గురుస్వామి కీర్త సుధాకర్ ఆధ్వర్యంలో ఈ 18 నారికేళ పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప ఆలయ ప్రధాన తంత్రి కల్లూరిమఠం విష్ణునారాయణపొట్టి ఈ పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. తొలుత అయ్యప్ప దీక్షా స్వాముల సమక్షంలో ఆయల ప్రాంగణంలో కొబ్బరి చెట్లు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్ పడిపూజను అయ్యప్ప స్వాములతో కలిసి దర్శించుకొని ఆ తర్వాత గురుస్వామి సుధాకర్‌ను, తంత్రి విష్ణునారాయణ పొట్టిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, ఆలయ చైర్మన్ వోలం చంద్రశేఖర్, కార్యదర్శి పోలేపల్లి యాకుబ్‌రెడ్డిలతో పాటు ధరకర్తలు, అన్నప్రసాద వితరణమండలి సభ్యులు, మట్టి గణపతి ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఏర్పాటు ఆనందకరం

*కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

కేసముద్రం ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ కేసముద్రం పట్టణాన్ని మున్సిపాలిటీ కేంద్రంగా అభివృద్ధి పరుస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్య హర్షణీయమన్నారు. ఆయనిక్కడ శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కేసముద్రంను మున్సిపాలిటీగా ప్రకటించడం ఈ ప్రాంత ప్రజలను ఆనందంలో ముంచెత్తిందన్నారు. ఇందుకు కృషి చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీగా ఏర్పాటు కానున్న కేసముద్రంను భవిశ్యత్తులో అన్ని రకాలుగా అభివృద్ధి పరచే దిశగా కూడా వీరు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేత

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

*ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్*

ముఖ్యమంత్రి కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం వరంగల్ ఓ సిటీ స్టేడియం లో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సీఎం కప్ 2024 సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ, 10 నుండి 12 తేదీల్లో మండల, మున్సిపల్ స్థాయిల్లో, 17 నుండి 21 వరకు జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. 6000 మంది క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో 31 ఈవెంట్లలో పాల్గొని, జిల్లా స్థాయిలో గెపుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో జిల్లా స్థాయిలో వరంగల్ జిల్లా



నుండి గెలుపొందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు అధిక బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ నెల 27న రాష్ట్ర స్థాయి ఖో ఖో వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖో ఖో క్రీడలో పాల్గొనే క్రీడాకారుల ప్రదర్శనను ప్రతి సంవత్సరం అసెస్మెంట్ చేస్తారని, స్టాండర్డ్స్ కు తగ్గట్టుగా ప్రతిభా కనబరచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ... క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరోసారి క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. ఖో ఖో కబడ్డీ వాలీబాల్ ఫుట్బాల్ హ్యాండ్ బాల్ నెట్ బాల్ బేస్ బాల్ బాస్కెట్బాల్ తదితర క్రీడాంశాలలో జిల్లా స్థాయిలో మహిళా పురుషుల విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు కలెక్టర్ బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాస్ యాదవ్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి ధనరాజ్ పుశు, పీఈటీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. అథ్లెటిక్ జనరల్ సెక్రటరీ హరిలాల్, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టీ.లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు అందించాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*

ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందిచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో డిఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅత్యధికంగా పంట రుణాలను ఇవ్వాలన్నారు. లబ్ది దారులకు జాప్యం లేకుండా రుణాలు అందివ్వాలని సూచించారు. రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం 1344.57 కోట్లు కాగా ఇప్పటివరకు 447.33 కోట్లు రుణ లక్ష్యం సాధించామన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఇ, గృహ నిర్మాణాలు, ఎడ్యుకేషన్ రుణాలను క్షుణ్ణముగా సమీక్షించారు. బ్యాంకుల వారిగా వివిధ బ్యాంకు అధికారులతో వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని



ఆదేశించారు. బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలి అన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్ధిదారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జ రైతు వేదికలల్లో ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులకు కృషి చేయాలి అన్నారు. అత్యధికంగా పంట రుణాలు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు, సెరికల్చర్ యూనిట్లు నెలకొల్పేందుకు పెద్ద మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలి అన్నారు. పట్టణ ప్రాంతములో వీది వ్యాపారులకు రుణాలు సకాలములో ఇవ్వాలన్నారు. ఇదేవిధంగా రుణ లక్ష్యాలను పెంచుతూ అత్యధిక మంది నిరుపేదలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు సహకరించాలన్నారు. విద్యారుణాలు కూడా అధిక మొత్తంలో ఇవ్వాలని విద్యాభి వృద్ధి కృషి చేయాలన్నారు. రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకు లో రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. మహిళా శక్తి ప్రోగ్రాం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు మోడల్ సి ఎస్ సి కేంద్రాలు ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఆర్ ఎస్ ఈ టి ఐ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాన్నారు. రుణాలు పొందిన లబ్ధిదారులు రుణాల వినియోగంలో అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాల న్నారు. ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ అలీ బాబా, డి.ఆర్.డి.ఏ., పి.నరేష్ ., ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, జిల్లా అధికారులు బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గోపాల్ రావు**

**వాజేడు పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి**

*వాజేడు ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గోపాల్ రావు అన్నారు. శనివారం వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయ నవైద్యాధికారులు, ఫీల్డ్ స్టాప్, ఆశా కార్యకర్తలతో ప్రోగ్రామ్స్ మీద రివ్యూ నిర్వహించారు. అన్ని ప్రోగ్రామ్స్ ఎక్కువ పర్సంటేజ్ తీసుకురావాలని వైద్య సిబ్బందికి ఆశ కార్యకర్తలకి ఆదేశించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు డెలివరీ అయి నబాలింతలను పరీక్షించి తగిన



జాగ్రత్తలు సూచించారు. ఫార్మసీ రూమ్ , ల్యాబ్ ని తనిఖీ చేసి ఎక్రే రూమ్ వ్యాక్సిన్ రూమ్ ల మెయి ంటెనెన్స్ లించిన ఆయన వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శీతాకాలంలో వచ్చే. దగ్గు. జలుబు. ఆస్మా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చలికాలం సెట్టర్స్ ఒంటినిండా దుస్తులు వాడాలని, సూచించారు. మొట్టమొదటగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కి వైద్య అధికారులు మరియు వైద్య సిబ్బంది బొకే అందజే యడం జరిగింది సాల్వతో సన్మానించారు. వైద్యాధికారి డాక్టర్ మనోహర్, హెల్త్ ఎడ్యుకేటర్ సంపత్, వాజేడు వైద్యాధికారి డాక్టర్ కొమరం మహేందర్, డాక్టర్ మధుకర్ డాక్టర్ యోషిత జ్ఞానస హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరమణ, కోటిరెడ్డి. ఏఎన్ఎం లు నాగేంద్ర కుమారి, సత్య నాగవేణి, లలిత కుమారి, రాజేశ్వరి, ఛాయదేవి, కన్యాకుమారి, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు. ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,డిసెంబర్21,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్‌టోప్పో, కె.వీరబ్రహ్మాచారిలతో కలసి వారు మాట్లాడుతూ చర్చిలను విద్యుత్ కాంతులతో అలంకరించాలని, శానిటేషన్ నిర్వహించి, త్రాగునీరు అందించాలన్నారు. ప్రత్యేక ప్రార్థనలు, కార్యక్రమాల అనంతరం విందు ఏర్పాటు చేయాలన్నారు. చర్చిల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివోలు కృష్ణవేణి, గణేష్, జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ బీమ్లానాయక్, డివిహెచ్ఓ మరియన్న, డియంహెచ్‌వో మురళిధర్, మరిపెడ మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, తహశీల్దార్లు భగవాన్‌రెడ్డి, సైదులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాలకృష్ణ, ఫైర్ అధికారి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-ఉద్యోగుల సమ్మెకు మద్ధతు తెలిపిన మాజి ఎంపి**

*మహబూబాబాద్ టౌన్,డిసెంబర్21,ప్రభాతవార్త:*



సమగ్ర శిక్ష ఉద్యోగులకు గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామి మేరకు వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని మాజీ ఎంపి మాలోతు కవిత అన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న అధ్యక్షతన చేస్తున్న సమ్మె శిభిరానికి శనివారం చేరుకొని వారికి మద్ధతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రకరకాల కారణాల వల్ల రెగ్యులరైజ్ కాకుండా ఎన్నికల కోడ్ అడ్డు రావడం వలన టిఆర్ఎస్ ప్రభుత్వం వీరి సమస్యను తీర్చలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామిలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా గత ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబివి ఎస్.వోలు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రేమపూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

**- ఎంపీ కడియం కావ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు21 ప్రభాతవార్త :*



ప్రేమపూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని శివునిపల్లిలో అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో ఎంపీ కడియంకావ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం, దీవెనలతోనే ఎంపీగా మీముందు ఉన్నానని అన్నారు. మణిపూర్ మైనారిటీలపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహారిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, మహిళలు అని చూడకుండా దాడులకు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఉండే క్రిస్టియన్ల దాడులు చేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు జరగకూడదని అన్నారు. దేశంలో అన్నివర్గాల ప్రజలకు అండగా ఉండేపార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, క్రిస్టియన్ మతపెద్దలు, పాస్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### పలు విభాగాల అధికారులతో సమీక్షించిన మేయర్

*వరంగల్ క్రైమ్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త) :*

లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం మేయర్ ఛాంబర్స్ లో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో ఆయా విభాగాల లక్ష్యాల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని సమీక్షిస్తూ 70 వేల పై చిలుకు దరఖాస్తులలో 12వేల దరఖాస్తులు మాత్రమే పరిశీలించడం జరిగిందని, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారుల సమన్వయ లోపం వల్ల అనుకున్నంత స్థాయిలో దరఖాస్తుల పరిష్కరణ జరగడం లేదని, టౌన్ ప్లానింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ దరఖాస్తుల పరిష్కారం వేగవంతంగా చేపట్టే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ను రిక్వెస్ట్ చేయాలని సిటీ ప్లానర్ను ఆదేశించారు. అదేవిధంగా హెల్ప్ డెస్క్ వద్ద ప్రతిరోజు వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులకు తెలియజేయు విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బల్దియా ఆధ్వర్యంలో పలు పథకాల కింద కొనసాగుతున్న, చేపట్టబోయే పనుల వివరాలను గురించి సమీక్షించి కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ఇంకను ప్రారంభం కాని పనులను తక్షణమే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, మురికి కాల్వలలో పూడికలను చెత్తను తొలగించడంతోపాటు ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరించేలా పారిశుద్ధ్య అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమీక్షలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఇంచార్జ్ సిపి రవీందర్ రాడ్కర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈ ఈలు శ్రీనివాస్ మహేందర్, ఐటీ మేనేజర్ రమేష్, డి.ఈ లు, ఏసీపీలు ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆశయాల సాధనకు కృషి చేయాలి:

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు

*భీమదేవరపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త):*

అమరుల ఆశయాల సాధన కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున వంగర గ్రామంలో ఇటీవల సిపిఐ జిల్లా సమితి సభ్యులు మంచాలు తిరుపతి అనారోగ్యంతో మరణించడంతో సంతాప సభ మండల సిపిఐ కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధి కోసం ప్రజా ఉద్యమాలకు తిరుపతి మరణం తీరని లోటు అని మరణించిన వారి ఆశయాలకు సాధన కోసం ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని అన్నారు. మంచాలు తిరుపతి చిన్ననాటి నుండి ప్రజా ఉద్యమాలలో ఏఐఎస్ఎఫ్ లో చురుకుగా పాల్గొని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పని చేశారని ఈ ప్రాంత పేదవారికోసం ఇళ్ల స్థలాలు సాగు భూముల కోసం పరితపించి సమాజ స్థాపన కోసం అనేక పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు అని మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొని ముఖ్య భూమిక పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నిధులు జ్యోతి ,జిల్లా సహాయ కార్యదర్శి మద్దెలఎల్లేష్ మండసదాలక్ష్మి, ఉట్కూరి రాములు తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

*డిసెంబర్ 21, (ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నేడు అమలు చేసిన ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం అనే రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలనలో నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా చేసుకొని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ గారు డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) గార్ల ఆదేశాల మేరకు నేడు డివిజన్ పరిధిలోని స్తంభంపల్లి గ్రామం లో ఇంటింటి సర్వే జరిగింది. సర్వేలో వార్డ్ ఆఫీసర్ కృష్ణ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్, పసునూరి శ్రవణ్ కుమార్, పోచన శ్రీలత w/o శ్రీనివాస్, బట్టమేకల భరత్, సమన్వయ కమిటీ సభ్యులు ఆకుల మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు దుస్సా కమలాకర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలకొట్ల రాజు, పోచన రాజు, కాట్రావుల రవి,జిల్లారపు మధుసూదన్, కుంచాల సుధాకర్, చేసారాలు మోహన్ రావు మొదలగు వారు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ వర్కర్ కుటుంబానికి నగదు అందజేత

*నడికూడ, డిసెంబర్ 21, (ప్రభాతవార్త :*

మండలంలోని నర్సక్క పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ కోడెపాక రాజయ్య కుటుంబ సభ్యులను కలిసి మండల పంచాయతీ అధికారి సి చేతన్ కుమార్ రెడ్డి పరామర్శించారు. అంత్యక్రియల కోసం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెల్లించాల్సిన పదివేల రూపాయల నగదును మధుకర్కు ఎంపీఓ అంద జేశారు. పంచాయతీ కార్యదర్శి ఎన్ విద్యాసాగర్, మల్టీపర్పస్ వర్కర్ల సంఘం నడికుడ మండలాధ్యక్షుడు రామన్న,ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్, కారోబార్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## పనికిమాలిన ఆరోపణలు మానుకో

*నడికూడ, డిసెంబర్ 21, (ప్రభాతవార్త :*

వన్నాల వెంకట రమణబిఆర్ఎస్ మహిళా నాయకురాలు యశోద సింగిరెడ్డిమాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పై శుక్రవారం అజంజాహి మిల్లు కార్మిక భవనం విషయంలో పనికిమాలిన ఆరోపణలు చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ పై బిఆర్ఎస్ మహిళా నా యకురాలు యశోద సింగిరెడ్డి నిప్పులు చెరిగారు. అసలు అజంజాహి మిల్లు 199394 వ సంవత్సరంలో రికార్డ్ లోనే మొటేషన్ అయిందని ఆ సంవత్సరంలోనే అజంజాహి స్థలం మార్పిడి కూడా జరిగిందని అప్పుడు నరేందర్ మేయర్ గా ఉన్నారా అని ప్రశ్నించారు. కనీసం అవగాహన లేకుండా పనికి రాని రాజకీయాలు చేయకని హితవు పలికారు. అజంజా హి మిల్లు చరిత్ర గురించి కనీస అవగాహన లేని నువ్వు రాజకీయాలకు రారా చెప్పేయండి. ఇక పైన నరేందర్ మీద ఇలాంటి పనికి మాలిన మాటలు మాట్లాడి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.

## నల్లబెల్లి లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

*వర్ధన్నపేట, (ప్రభాతవా ర్త*

క్రీస్తు చూపిన మార్గంలో మానవులంతా నడుచుకోవాలని బిషప్ డేనియల్ అన్నారు. శనివారం నల్లబెల్లి లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. ఇసందర్భంగాముఖ్య అతిథిగా హాజరై న కాజిపేట ఏకేసియా మిని స్ట్రీస్ వ్యవస్థాపకులు బోధకులు దైవ జనులు బిషప్ డానియేల్ డి కళ్యాణపు ప్రసంగించారు. లోక కళ్యాణం కోసం యేసు ప్రభు కన్యక గర్భ మందు జన్మించడాని తెలిపారు.నల్లబెల్లి గ్రామంలో ఏక్లేసియా ప్రార్థన మందిరములో పాస్టర్ సుమన్ ఆధ్వ ర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించమన్నారు. పాస్టర్ కొండేటి సుమన్ సంఘపెద్దలు అబ్రాహాము, ఎలియా, ప్రవిన్, కరుణాకర్, భాస్కర్, అనిల్, కొమురయ్య,యాకయ్య, విజయ, రాణి, కృష్ణవేణి, రజిత, స్వరూప, అన్న పూర్ణ,క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## ఫోక్స్ కేసులో అరెస్టు

*భీమదేవరపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త):*

ఫోక్స్ కేసులో ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్టు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు. శనివారం రోజున ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రేసు అనిల్, బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన ప్రతిపాక రాజ్ కుమార్ యువకులు బాలికను వేధించినందుకు అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్టు తెలిపారు

## బిహార్ వలస కూలి హత్య కేసును చేదించిన పోలీసులు

*వరంగల్ క్రైమ్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త :*

భార్య పై అనుమానంతో హత్య చేసిన భర్త అతని బావమర్దులునిందితుల అరెస్టు రిమాండ్ కు తరలింపువివరాలు వెల్లడించిన ఏసిపి నందిరాం నాయక్ వరంగల్ నగరంలోని కరీమబాద్ ఎస్ఆర్ఆర్ తోట లో తేదీ 17122024 రాత్రి జరిగిన హత్య కేసులో నిందితులను విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్.. వివరాల్లోకెళితే.. భార్య పై అనుమానంతో బీహార్ కు



చెందిన దిల్ కుష్ కుమార్ ను భర్త భానోతు నగేష్, బామ్మర్దులు అశోక్, శ్రీనివాస్ లు దారుణంగా హత్య చేశారని మృతిని అక్క మని దూలర్ చంద్ర కుమార్ ఫిర్యాదు మేరకు హత్య చేసిన ముగ్గురిని పలు సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఏసీపీ తెలిపారు. అనంతరం ఎంతో చాకచక్యంగా వ్యవహరించి 72 గంటల్లోనే హత్య కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ వెంకటరత్నం ను ఎసిపి అభినందించారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ వెంకటరత్నం, ఎస్సైలు సురేష్ , శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్స్ కేసులో అరెస్టు

*భీమదేవరపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త):*

ఫోక్స్ కేసులో ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్టు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు. శనివారం రోజున ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రేసు అనిల్, బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన ప్రతిపాక రాజ్ కుమార్ యువకులు బాలికను వేధించినందుకు అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్టు తెలిపారు

# హైదరాబాద్ కు దీటుగా వరంగల్ అభివృద్ధికి కృషి.

. వరంగల్ ఉమ్మడి జిల్లా నగర సమగ్రాభివృద్ధికి మేధావుల సదస్సు

హన్మకొండ బ్యూరో
డిసెంబరు 21. ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లా, వరంగల్ నగర సమగ్రాభివృద్ధిపై హరిత హోటల్ హనుమకొండ లో పోరం ఫర్ బెటర్ వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా మేధావుల సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్ అధ్యక్షత వహించారు. పుల్లూరు సుధాకర్ మాట్లాడుతూ వరంగల్ నగరం, ఉమ్మడి జిల్లా అభివృద్ధి పరిస్థితిని గణాంకాలతో వివరించారు. నగర అభివృద్ధిపై ఫోరమ్ ఫర్ బెటర్ వరంగల్ విజన్ డాక్యుమెంట్ను విడుదల చేశారు. హైదరాబాద్ కు దీటుగా వరంగల్ నగర అభివృద్ధికి అన్ని అనుకూలతలు ఉన్నాయని నగరాన్ని జీవనయోగ్యంగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఉపాధి కల్పన కేంద్రంగా, ఆర్థిక చోదక శక్తిగా తీర్చిదిద్దా ఆవశ్యకతను సుధాకర్ వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా, నగర అభివృద్ధికి ప్రజాప్రతినిలంతా సమిష్టిగా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ముఖ్య అతిథి ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ పిలుపు ఇచ్చారు. గత పది సంవత్సరాలలో వరంగల్ నగరం చాలా వెనుకబడిందని కొత్తగా ఏర్పడిన సిద్దిపేట వంటి జిల్లాలు వరంగల్ కంటే అభివృద్ధి చెందాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా మరియు నగర పురోగతికి జిల్లా పౌర సమాజం మరియు మేధావులు నగర అభివృద్ధికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఉమ్మడి వరంగల్ విభజనతో జిల్లా తన రాజకీయ చారిత్రక ఆస్తిత్వాన్ని కోల్పోయిందని, వరంగల్ అనుమకొండ జిల్లాలను కలిపి వరంగల్ జిల్లా ఏర్పాటు చేయాలని మాజీ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహోదరు రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ సదానందం మాట్లాడుతూ వరంగల్ నగరమంతా ఒకే జిల్లాలో ఉండాలని, వరంగల్ పేరు శతాబ్దాల తరబడి వారసత్వ చిహ్నం దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. మామునూరు ఎయిర్పోర్టు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు వరంగల్ పారిశ్రామిక అభివృద్ధికి ఉపాధి కల్పనకు వరంగల్ కేంద్రంగా ఉంటే విద్య వైద్యానికి నైపుణ్య మానవ వనరులకు సేవా రంగానికి హనుమకొండ ప్రాంతం నిలయం అవుతుందని ఈ రెండు ప్రాంతాలు కలిస్తేనే పరస్పర పూరకంగా అభివృద్ధి చందగలవని మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వరరావు అభిప్రాయపడ్డారు. వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా చేయాలని, నగర మాస్టర్ ప్లాన్ పై పౌరులకు అవగాహన కల్పించాలని, భూగర్భ డ్రైనేజీ మామునూరు ఎయిర్పోర్ట్ కాజీపేట జంక్షన్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఈ సమావేశం తీర్మానించింది. గత నాలుగు దశాబ్దాలుగా ఆజంజాహి మిల్లు భూములు దురాక్రమనకు గురి



అవుతున్నాయని భూముల వాస్తవ విస్తీర్ణం, ఆక్రమణలను నిగ్గు తేల్చడానికి విశ్రాంత న్యాయమూర్తితో విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. వరంగల్ జిల్లా అభివృద్ధి పనులకు 6000 కోట్ల రూపాయల నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా శాసనసభ్యులకు ఎంపీలకు మంత్రులకు సభ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అభివృద్ధిని ఈ అభివృద్ధి యజ్ఞాన్ని ఇలాగే కొనసాగించవలసిందిగా సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో దాసరి కృష్ణారెడ్డి ప్రొఫెసర్ విజయబాబు ప్రొఫెసర్ రామిరెడ్డి ప్రొఫెసర్ సారంగపాణి, వి బాబురావు పురుషోత్తం సోమ రామమూర్తి మండల పరిసరాలు కవి సిరాజ్, జోగు చంద్రశేఖర్ ఇంకా పలు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకుతమ సూచనలను అందించారు. పోరం ఫర్ బెటర్ వరంగల్ కార్యదర్శి రాజు యాదవ్ వందన సేవ పని చేశారు.

## ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సామరస్య విలువలను కలిగి ఉండాలి

డిసెంబర్ 21, ప్రభాతవార్త బాలసముద్రం

:క్రిస్టమస్ పండుగను ను పురస్కరించుకొని ప్రజాభవన్ లో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న పాస్టర్లకు దుస్తులు పంపిణి చేసారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రకమైన మత విద్వేషాలు, కొట్లాటలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, మతాలను సమానంగా గౌరవించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం, అన్ని పండుగలకు సమాన గుర్తింపు లభించాలన్నదే తమ అభిమతమన్నారు. దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖసంతోశంగా ఉండా లని ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్టమస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని



అన్నారు. ఆ క్రీస్తు దేవేనలు ఎల్లపుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకొంటూ మరొకసారి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు కార్యదర్శి ఎం.పి. ఆనంద్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.వి. రాజు, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకృష్ణ, జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్కుమార్, నాయకులు హన్మకొండ కాలబ్, బిషప్ లు డాక్టర్ జోహన్ మార్కండయ్య, డాక్టర్ నిరంజన్ బాబు, డాక్టర్ ఐజాగ్, డాక్టర్ కొర్విన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త



శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా అరుంధతి విద్యాలయాల గ్రూప్ డైరెక్టర్ ప్రతిమ మాట్లాడుతూ గణితం లేనిది జీవితం లేదని జననం నుండి మరణం వరకు ప్రతి అంశం గణితంతో ముడిపడి ఉంటుందని అన్నారు. గణిత ఉపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులందరూ గణితం పై పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలు అవలీలంగా అధిరోహించవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు, గణిత చిహ్నాలతో అలంకరించిన పలు ఆకృతులు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, శైలజ ,కల్పనా, శిరీష ,లావణ్య జికియ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## త్రిసభ్య కమిటీ నా? లేక కాలయాపన కమిటీ నా?

ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికుల అనుమానాలు?

డిసెంబర్ 21, ప్రభాతవార్త బాలసముద్రం

:ఇటీవల తెలంగాణ ప్రభుత్వం గత కొన్ని ఏళ్ల నుండి ఆర్టీసీ సంస్థలో డ్రైవర్ కండక్టర్లు గా పనిచేసే అక్రమ కేసుల వల్ల సుమారు 500 మంది ఉద్యోగాలు కోల్పోయిన వారికి తిరిగి ఉద్యోగాలు ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలనే నిర్ణయంతో ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో త్రిసభ్య కమిటీ వేసింది. అయితే ఆ కమిటీ ఎప్పటిలోగా సమస్యలు పరిష్కరిస్తుంది? విధివిధానాలు ఏంటి? కాల పరిమితి ఏంటి? అనేది ఇంతవరకు స్పష్టంగా తెలుపలేదు. కార్మికులు ఈ కమిటీకి తమ విజ్ఞప్తులు తెలుపవచ్చా లేదా అనే అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. ఈ విషయమై ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులు తమ అనుమానాలను బాహాటంగా వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు ఇచ్చే త్రిసభ్య కమిటీ నా? లేక కాలయాపన చేస్తూ కాలం గడిపే కమిటీ నా? అనే పలు అనుమానాలు ఆర్టీసీ కార్మికులను రేకిత్తిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు రేవంత్ రెడ్డి గారు పాదయాత్ర సందర్భంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని, ఉద్యోగ భద్రత, ప్రభుత్వంలో విలీనం, పిఆర్సీలు ఇంకా అనేక విషయాలపై హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన హామీని నిలబెట్టుకోలేకపోయింది. దీనిని బట్టి ఆర్టిసి కార్మికులు తమ అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ కమిటీపై ఆర్టీసీ జిల్లా అధికారులకు కూడా ఎటువంటి సమాచారం లేదని తెలుస్తోంది. ఏది ఏమైనా అక్రమంగా రిమూవల్స్ అయి ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులు గతి కొన్ని సంవత్సరాలు నుండి అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించుకోలేక కూలీ పనులకు కూడా వెళ్ళ వలసి వస్తుంది. ఈ విషయంలో ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం సరైన న్యాయం చేస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిందే.

## పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఇవ్వాలి

తుర్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార

_పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఇవ్వాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్లో భాగంగా తెలంగాణ ఆహార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంస్క ృతిని ప్రతిబింబించేలా వివిధ రకాల వంటలను తయారు చేసుకొని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యంగా పెరగాలంటే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఇవ్వాలని అన్నారు .ఆహార దినోత్సవ ప్రదర్శనలో భాగస్వాములై తల్లిదండ్రులను ఉపాధ్యా యులను అభినందించారు. ఈ కార్య్ర కమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆకుల విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు జెన్నెపల్లి అరుణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



## సమక్ష ఉద్యోగుల వినూత్న నిరస!

ప్రభాతవార్త హనుమకొండ విద్యావిభాగం డిసెంబర్ 21 :

హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్కు ధర్నా చౌక్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న నిరసన ప్రదర్శనలు చేశారు. బతకమ్మలు, బోనాలు పోతరాజుల విచిత్ర వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా 17 రోజులుగా పాఠశాల విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు వెళ్లడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడిందని వారిని రెగ్యులర్ చేసి ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చి వెంటనే సమ్మె విరమింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

మద్దిరాల /డిసెంబర్ 21: ప్రభాత వార్త:

మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పశువుల రైతులతో మండల పశు వైద్య అధికారిని డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ కృత్తిమ గర్భ నిర్ధారణ వలన లాభాలు సీజన్ వ్యాధులు వాటి నివారణ చర్యలు పశు గ్రాస పెంపకం దూడల నటల నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 37 పశువులకు గర్భ నిర్ధారణ చర్యలు50 దూడలకు నట్టల మందును త్రాగించడం జరిగినది.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

ఆలేరు డిసెంబర్ 21 ప్రభాతవార్త

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అహంకారంతో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని ఆలేరు మండల ఎన్ఎస్ఐ అధ్యక్షులు గంధ మల్ల నవీన్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఊత పవన్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో అమిత్ షా అహంకారంతో మాట్లాడిన వ్యాఖ్యలపై నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమంలో వారు పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అందే అఖిల్, కాసుల భాస్కర్, బరిగే శ్రీనివాస్, బుగ్గ నవీన్,సిరిగిరి సారయ్యా, పర్శ నరేష్,సంఘీ రంజిత్,గంధ మల్ల అశోక్, మహేష్,భానుప్రసాద్,భార్గవ్, రాజేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

